
విలేఖరులు కావలెను
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)
పూర్తి వివరములకు : 6281086394 సంప్రదించగలరు
ఎడిటర్ చల్లా శ్రీకాంత్

రాయల్ జర్నలిజం
RNI : APBIL/2023/86665
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 161 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | మంగళవారం 2 జూలై 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00
GUNTUR | VOL-01 | ISSUE - 161 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 2 TUESDAY JUNE 2024 | PAGES : 8 | Rs :2-00

# జులై 4న దిల్లీ పర్యటనకు సీఎం చంద్రబాబు

అమరావతి: ఏపీ ముఖ్యమ ంత్రి చంద్రబాబు జులై 4న దిల్లీకి వెళ్లను న్నారు. సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి ఆయన హస్తిన పర్యట నకు వెళ్తున్నారు.కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ సహా పలువురు నేతలతో భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం.కేంద్రం ప్రవేశ పెట్టబోయే బడ్జెట్‌లో ఏపీకి కేటాయింపులు, కేంద్ర పథకాల ద్వారా రాష్ట్రానికి గతంలో రావాల్సిన నిధులు, కొత్తగా తెచ్చుకోవా ల్సిన పథకాలపై నిర్మలా సీతారామన్‌తో చర్చించే అవకాశం ఉంది. గత ప్రభుత్వం తీసుకున్న అప్పుల నుంచి తేరుకొనేందుకు కేంద్రం నుంచి అవసరమైన మద్దతును కోరడంతో పాటు రాష్ట్రానికి విరివిగా నిధులు అందించి అమరావతి, పోలవరం నిర్మాణానికి పూర్తి స్థాయిలో సహకరించాలని కోరనున్నట్లు సమాచారం. ఈ సందర్భంగా సీఎం అయ్యాక తొలిసారి వెళ్తున్నందున ప్రధాని నరేంద్ర మోదీని సైతం కలిసే అవకాశం కూడా ఉన్నట్లు పార్టీ వర్గాల సమాచారం. ప్రస్తుతం కేంద్ర బడ్జెట్‌పై కసరత్తు కొనసాగుతోంది. శాఖల వారీగా సమీక్షలు, వివిధ రంగాల నిపుణుల ద్వారా బడ్జెట్ కేటాయింపు అంశాలపై చర్చలు జరుగు తోన్న నేపథ్యంలో చంద్రబాబు పర్యటన కీలక ప్రాధాన్యం సంతరించుకుంది. మరోవైపు, పోలవరానికి సంబంధించి అంతర్జాతీయ నిపుణులు పరిశీలించి ఒకట్రెండు రోజుల్లో నివేదికను కొలిక్కి తెచ్చి సీఎం చంద్రబాబు, కేంద్రానికి సమర్పించే అవకాశం ఉంది. దీంతో ఇటీవల పోలవరంపై శ్వేతపత్రం విడుదల చేసిన సీఎం చంద్రబాబు.. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో తదుపరి కార్యాచరణ ఎలా ఉండాలనే విషయంపై కేంద్ర జలశక్తి అధికారులతోనూ చర్చించే అవకాశం కనబడుతోంది.



# మైక్ కట్ చేస్తున్నాననడం సరికాదు..

## ఇది గౌరవానికి సంబంధించిన అంశం: ఓం బిర్లా



దిల్లీ: కీలక అంశాలపై చర్చకు పట్టుబట్టిన సమయాల్లో సభాపతి సూచనల మేరకు ప్రిసైడింగ్ అధికారులు ప్రతిపక్ష నేతల మైక్‌లను కట్ చేస్తున్నారంటూ వచ్చిన ఆరోపణలపై లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.మైక్‌ను ఆపరేట్ చేసేందుకు వాళ్ల దగ్గర ఎలాంటి రిమోట్ కంట్రోల్స్ ఉండవని స్పష్టం చేశారు. ఇది సభాపతి గౌరవానికి సంబంధించిన విషయమని, ఇలాంటి అంశాలపై ఆరోపణలు చేయడం విచారకరమన్నారు. అనవసర విషయాలతో సమయం వృథా చేయకుండా సభ్యులంతా ప్రజల సమస్యలపై మాట్లాడాలని తాను కోరుకుంటున్నట్లు చెప్పారు." సభాపతి స్థానంలో ఉన్న ఎవరైనా కేవలం రూలింగ్ లేదా ఆదేశాలు మాత్రమే ఇవ్వగలరు. సభలో మాట్లాడేందుకు అవకాశమిస్తూ సభ్యుడి పేరు పిలిచినప్పుడు, సభాపతి ఆదేశాల మేరకు అక్కడున్న సిబ్బంది సంబంధిత వ్యక్తికి మైక్ కనెక్షన్ ఇస్తారు. అంతే తప్ప చైర్‌లో కూర్చున్న వ్యక్తికి గానీ, ప్రిసైడింగ్ అధికారులకుగానీ మైక్‌ను ఆపరేట్ చేసే అవకాశం ఉండదు." అని ఓం బిర్లా స్పష్టం చేశారు. సభాపతి స్థానంలో స్పీకర్ లేనప్పుడు సభను సజావుగా నడిపించేందుకు ఏర్పాటు చేసిన స్పీకర్ ప్యానెల్‌లో అన్ని పార్టీల సభ్యులు ఉంటారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. " ఇది స్పీకర్ స్థానానికి ఉన్న గౌరవానికి సంబంధించిన అంశం. కనీసం ప్యానెల్‌లో ఉన్నవారైనా ఇలాంటి ఆరోపణలు చేయకూడదు. కాంగ్రెస్ సీనియర్ నేత కె. సురేశ్ కూడా స్పీకర్ ప్యానెల్‌లో ఉన్నారు. మైక్‌ను సభాపతి కంట్రోల్ చేయగలరో? లేదో? ఆయనైనా చెప్పాలి" అని ఓం బిర్లా వ్యాఖ్యానించారు.శుక్రవారం లోక్‌సభ సమావేశాలు జరుగుతున్న సమయంలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ నీట్ పరీక్ష నిర్వహణలో చోటు చేసుకున్న అక్రమాలపై చర్చించాలని డిమాండ్ చేశారు. ఈ సమయంలో తనను మాట్లాడనీయకుండా మైక్ కట్ చేశారని ఆరోపించారు. దీనిపై స్పీకర్ స్పందించారు. గతంలో అలాంటి ఏర్పాటు ఉండేదని, ఇప్పుడు మాత్రం మైక్రోఫోన్‌ను ఆపరేట్ చేసే వెసులుబాటు సభాపతికి లేదని చెప్పారు. చైర్ ఆదేశాల మేరకు పార్లమెంట్ సిబ్బంది దానిని ఆపరేట్ చేస్తారని వివరించారు. తాజాగా ప్రతిపక్షాలు మరోసారి అదే వాదన తీసుకురావడంతో ఒకింత అసహనానికి గురవుతూనే స్పష్టత ఇచ్చారు.

# కొత్త నేర చట్టాలపై విపక్షాలది అనవసర ఆరోపణే: కేంద్ర హోం మంత్రి అమిత్ షా



దిల్లీ: కొత్త నేర, న్యాయ చట్టాలతో త్వరగా న్యాయం జరుగుతుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పునరుద్ఘాటించారు. ఆదివారం అర్ధరాత్రి నుంచి అవి అమల్లోకి వచ్చిన తరుణంలో ఆయన మీడియాతో మాట్లాడారు. వాటిపై విపక్ష నేతలు అనవసరంగా ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు .స్వాతంత్ర్యం వచ్చిన 77 సంవత్సరాల తర్వాత దేశానికి పూర్తిస్థాయి స్వదేశీ న్యాయవ్యవస్థ లభించిందని అమిత్ షా వెల్లడించారు. అందులోని నిబంధనలతో వివిధ వర్గాలకు చెందిన ప్రజలు లబ్ధి పొందనున్నారని చెప్పారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణ ంగా బ్రిటిష్‌కాలం నాటి పలు సెక్షన్ల స్థాన ంలో కొత్త వాటిని తీసుకువచ్చామని తెలి పారు. మహిళలపై హింసకు సంబం ధించిన నేరాలపై మాట్లాడుతూ.. బాధితు రాలి ఇంటివద్దే ఆమె వాంగ్మూలం రికార్డు చేసేందుకు కొత్త చట్టాలు అనుమతిస్తా యని, ఆన్‌లైన్‌లోనే ఎఫ్ఐఆర్ నమోదు చేసుకునే వీలు ఉందని గుర్తుచేశారు. "మూకదాడులకు సంబంధించి ఇంతకా లం ప్రత్యేక నిబంధన ఏదీ లేదు. వీటిలో దానిని నిర్వచించాం. రాజద్రోహం అనే పదాన్ని తొలగించాం. అయితే దేశ సార్వభౌమత్వం, సమగ్రతలకు భంగం కలిగించే చర్యలు శిక్షార్హమైనవి" అని వెల్లడించారు.కొత్త చట్టాల కింద అర్ధరాత్రి 12.10 గంటలకు గ్వాలియర్‌లో తొలి కేసు నమోదైందని, అది ద్విచక్ర వాహన దొంగతనానికి సంబంధి చినది హోం మంత్రి తెలిపారు. దీనికి ముందు దిల్లీలో వీధి వ్యాపారిపై తొలి కేసు నమోదైందని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. తాజాగా దానిపై మంత్రి స్పష్టత ఇచ్చారు."కొత్త న్యాయ చట్టాలపై విపక్ష నేతలు అనవసర ఆరోపణలు చేస్తున్నారు. వాటిపై లోక్‌సభలో 9.30 గంటలు, రాజ్యసభలో 6 గంటలు చర్చించాం. నాలుగు సంవత్సరాల చర్చ తర్వాతే వాటిని తీసుకువచ్చాం. కొత్త చట్టాలతో త్వరగా న్యాయం జరుగుతుంది. నేర విచారణ నిర్దిష్ట సమయంలో పూర్తవుతుంది. వాటిపై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నాం. అలాగే తమ అభిప్రాయాలు చెప్పాలని ఎంపీలకు లేఖ కూడా రాశా" అని అమిత్ షా తెలిపారు. గతంలో పోలీసుల హక్కులకు రక్షణ ఉ ందని, ఇప్పుడు ఫిర్యాదు చేసిన, బాధిత వ్యక్తి హక్కులకు కూడా రక్షణ లభిస్తుందని చెప్పారు. బ్రిటిష్ పాలన నాటి చట్టాలు శిక్షకు ప్రాధాన్యమిస్తే, తాము న్యాయానికి పెద్దపీట వేశామని మరోసారి గుర్తు చేశారు.మన దేశంలో బ్రిటిష్ వలస పాలన నుంచి కొనసాగుతున్న భారతీయ శిక్షా స్మృతి(ఐపీసీ), నేర శిక్షాస్మృతి (సీఆర్‌పీసీ), భారత సాక్ష్యాధార చట్టం కనుమరుగు కానున్నాయి. వాటి స్థానంలో గతేడాది పార్లమెంటు ఆమోదించిన భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్య అధినియమ్(బీఎస్ఏ) అమల్లోకి వచ్చాయి.

# 'మోదీజీ నవ్వరెందుకో'.. రాహుల్ ప్రశ్నకు ప్రధాని ఏం చెప్పారంటే?



దిల్లీ: లోక్‌సభ సమావేశాలు సోమవారం వాడీవేడిగా సాగాయి. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రసంగిస్తూ కేంద్రంపై ధ్వజమెత్తారు.ఈ సందర్భంగా ఆయన చేసిన కొన్ని మతపరమైన వ్యాఖ్యలను అధికార పక్షం తీవ్రంగా తప్పుబట్టింది. ఇక, రాహుల్ ప్రసంగంలో కొన్ని ఆసక్తికర సంభాషణలు చోటుచేసుకున్నాయి. మోదీజీ ఎప్పుడూ సీరియస్‌గా ఎందుకు ఉంటారని ఆయన అడగ్గా.. ప్రధాని దీనికి గట్టి కౌంటర్ ఇచ్చారు. అసలేం జరిగిందంటే..''సభాపక్ష నేత అయిన ప్రధాని మోదీ విపక్షంతో ఎప్పుడూ సరదాగా మాట్లాడిన సందర్భాల్లేవ్. కనీసం మేం ఎదురుపడినప్పుడు ఆయన ముఖంలో చిరునవ్వు కూడా కన్పించదు. మోదీజీ ఎందుకు ఎప్పుడు సీరియస్‌గా ఉంటారు?" అని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. దీనికి సభలో ఉన్న ప్రధాని వెంటనే బదులిస్తూ.. "ప్రతిపక్ష నేతను సీరియస్‌గా తీసుకోవాలని ప్రజాస్వామ్యం, రాజ్యాంగం నాకు నేర్పించాయి" అని అన్నారు. దీంతో అధికార పక్షం సభ్యులంతా నవ్వులు చిందించారు.

**రాసిపెట్టుకోండి: రాహుల్ ఛాలెంజ్**

ఇక, లోక్‌సభ వేదికగా ప్రధాని మోదీకి రాహుల్ గాంధీ బహిరంగ సవాల్ విసిరారు. "నేను గుజరాత్ వెళ్లి టెక్స్‌టైల్ పరిశ్రమ యజమానులతో మాట్లాడా. నోట్ల రద్దు, జీఎస్‌టీని ఎందుకు తీసుకొచ్చారో తెలుసా? అని వారిని అడిగా. అది కేవలం బిలియనీర్ల కోసమే అని వారు చెప్పారు. ప్రధాని కేవలం సంపన్నుల కోసమే పనిచేస్తున్నారు. భాజపాకు నేను చెప్పేది ఒక్కటే..! రాసిపెట్టుకోండి వచ్చే గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా కూటమి వారిని ఓడిస్తుంది" అని అన్నారు.

**అయోధ్య సందేశమిచ్చింది..**

ఈ సందర్భంగా అయోధ్య ఆలయం ఉన్న యూపీలోని ఫైజాబాద్ స్థానంలో భాజపా ఓటమిపై స్పందిస్తూ రాహుల్ విమర్శలు గుప్పించారు. "శ్రీరాముడి జన్మస్థలమైన అయోధ్య మీకు సరైన సందేశమిచ్చింది.

# మాది సాధింపుల ప్రభుత్వం కాదు... ప్రజల ఆకాంక్షలు సాధించే ప్రభుత్వం

- 100 శాతం గ్రామాలకు రక్షిత మంచి నీరు అందించిన రాష్ట్రం చేయడమే మా ముందున్న లక్ష్యం
- రుషికొండ రాజప్రాసాదం డబ్బులతో ఓ జిల్లాను అభివృద్ధి చేయొచ్చు - పంచాయతీరాజ్ శాఖలో అప్పులు చూసి జీతం వద్దని చెప్పేశాను
- ప్రభుత్వ సిబ్బందితో సక్రమంగా పింఛన్ల పంపిణీ చేసి చూపించాం
- పిఠాపురం నియోజకవర్గం, గొల్లప్రోలులో సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



పిఠాపురం, :రాష్ట్రాభివృద్ధి... ప్రజా సంక్షేమం కోసం నేను బలమైన సంకల్పంతో ఎన్నికలకు వచ్చాను. ప్రజలంతా జనసేనను వంద శాతం విశ్వసించారు. వందకు వంద స్ట్రయిక్ రేటు ఇవ్వాలని కోరితే, ప్రజలంతా నిండు మనసుతో ఆశీర్వదించారు. ఇప్పుడు పాలనలోనూ అదే బలమైన సంకల్పాన్ని చేసుకుంటున్నాను. 100 శాతం గ్రామాలకు పూర్తిస్థాయి రక్షిత మంచినీటి పథకం అమలైన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తయారు చేయాలి. ప్రతి గ్రామం గొంతు తడవాలి.. ప్రతి ఇంటికి లోటు లేకుండా నీరు అందాలి. కాలుష్యపు నీరు లేకుండా ప్రజలందరి ఆరోగ్యానికి భరోసా ఇవ్వాలి అన్నదే లక్ష్యమ'ని ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ అన్నారు. మొన్నటి వరకు ఎన్నికల సమయంలో విమర్శలు, ప్రతివిమర్శలు అయిపోయాయి. ఇప్పుడు పూర్తిగా పాలనపారమైన సవాళ్లను అధిగమించాల్సి ఉందన్నారు. గత ప్రభుత్వం వ్యవస్థలను పూర్తిస్థాయిలో నిర్వీర్యం చేసిందనీ, వాటిని గాడిలోపెట్టేందుకు పూర్తి స్థాయిలో పని చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. సోమవారం పిఠాపురం నియోజకవర్గం, గొల్లప్రోలులో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. రూ.3 వేల పింఛనును రూ.4 వేలు చేశారు. ఏప్రిల్ నుంచి అమలు చేస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. ఆ మేరకు గత మూడు నెలలకు సంబధించిన రూ.3 వేలు కలిపి మొత్తంగా రూ.7 వేలు పింఛను ఇచ్చారు. పిఠాపురం నియోజకవర్గంలోని గొల్లప్రోలుకి చెందిన దివ్యాంగురాలు మేడిశెట్టి నాగమణి కి మొదటి పింఛను అందించారు. అనంతరం పింఛనుదారులతో స్వయంగా మాట్లాడి వారి సాదకబాధకాలు తెలుసుకున్నారు. అనంతరం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "నన్ను నిండు మనసుతో ఆశీర్వదించి గెలిపించిన పిఠాపురం నియోజకవర్గ ప్రజలకు వేవేల ధన్యవాదాలు. గెలవగానే పెద్ద ఊరేగింపు నిర్వహించాలని చాలామంది చెప్పారు. అయితే నియోజకవర్గానికి ఏదైనా మేలు కలిగించే విషయంతోనే వారి ముందుకు వచ్చి కృతజ్ఞత చెప్పుకోవాలనే తలంపుతో ఈ రోజు పింఛన్ల పంపిణీ కోసం నియోజకవర్గానికి వచ్చాను. నాకు సభలు, ఊరేగింపులు ముఖ్యం కాదు. నియోజకవర్గ ప్రజలంతా ఆనందంగా **(మిగతా 4వ పేజీలో)**




# దిల్లీ హైకోర్టులో కవితకు నిరాశ.. బెయిల్ పిటిషన్లు తిరస్కరణ

దిల్లీ: భారాస ఎమ్మెల్సీ కవితకు దిల్లీ హైకోర్టులో నిరాశ ఎదురైంది. దిల్లీ మద్యం కేసులో అరెస్టయిన ఆమె బెయిల్ కోరుతూ దాఖలు చేసిన రెండు వేర్వేరు పిటిషన్లను దిల్లీ ఉన్నత న్యాయస్థానం తిరస్కరించింది.సీబీఐ, ఈడీ తనపై నమోదు చేసిన కేసుల్లో బెయిల్ మంజూరు చేయాలంటూ ఆమె దిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. మద్యం కేసులో ప్రమేయం ఉందన్న ఆరోపణలతో మార్చి 15న ఈడీ అధికారులు కవితను అరెస్టు చేసి దిల్లీకి తరలించిన విషయం తెలిసిందే. వారం రోజుల ఈడీ కస్టడీ అనంతరం జ్యుడీషియల్ కస్టడీకి తరలించాక.. ఏప్రిల్‌లో విచారణ సందర్భంగా సీబీఐ రెండు రోజుల పాటు తమ కస్టడీలోకి తీసుకొని ప్రశ్నించింది. ఆ తర్వాత ఆమెను అరెస్టు చేసినట్లు ప్రకటించింది. తర్వాత ఆమెను కోర్టులో హాజరు పరచగా.. 14 రోజులు రిమాండ్ విధిస్తూ కోర్టు ఉత్తర్వులు ఇచ్చిన నేపథ్యంలో ప్రస్తుతం కవిత జ్యుడీషియల్ కస్టడీలో ఉంటున్నారు.దీంతో తనపై సీబీఐ, ఈడీ నమోదు చేసిన కేసులపై బెయిల్ కోరుతూ గతంలో రెండు వేర్వేరు పిటిషన్లను దిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో కవిత దాఖలు చేయగా.. విచారించిన ఆ న్యాయస్థానం బెయిల్ నిరాకరించింది.

# మోదీ అంతరిక్షంలోకి వెళ్లగలరా? - ఇస్రో చీఫ్ ఏమన్నారంటే!

అమరావతి :అంతరిక్షంలోకి మానవులను తీసుకెళ్లే 'గగన్‌యాన్' మిషన్ అందుబాటులోకి వచ్చిన తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా అక్కడికి వెళ్లవచ్చని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఛైర్మన్ ఎస్.సోమనాథ్ పేర్కొన్నారు. మన ప్రభుత్వాధినేతను అంతరిక్షంలోకి పంపించగలిగే శక్తిసామర్థ్యాలు పొందగలిగితే మనందరికీ ఎంతో గర్వకారణమని అన్నారు. గగన్‌యాన్‌కు సంబంధించి ఓ జాతీయ వార్తా ఛానల్‌కు ఇంటర్వ్యూ ఇచ్చిన ఆయన.. మిషన్‌కు సంబంధించి తాజా సమాచారాన్ని వెల్లడించారు."వీఐపీలను పంపించడం ప్రస్తుత దశలో సాధ్యపడదు. ఎంతో నైపుణ్యం అవసరమైన ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలంటే నెలలు, సంవత్సరాల తరబడి శిక్షణ పొందాల్సి



ఉంటుంది. మోదీ వంటి ప్రముఖులకు మరెన్నో కీలక బాధ్యతలు ఉంటాయి. ఐఎస్ఎస్‌కు వెళ్లే వ్యోమగాములకు ప్రస్తుతం శిక్షణ కొనసాగుతోంది'' అని ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ పేర్కొన్నారు. ఒక ప్రభుత్వాధినేత స్వదేశీ వాహనంలో అంతరిక్షంలోకి అడుగు పెట్టడమనేది మనందరికీ ఎంతో గర్వకారణమన్న ఆయన.. గగన్‌యాన్ ద్వారా అలా తీసుకెళ్లే సామర్థ్యాలను పొందగలమనే విశ్వాసం ఉందన్నారు. ప్రధాని మోదీ అంతరిక్షంలోకి వెళ్లే అవకాశం ఉందా? అని అడిగిన ప్రశ్నకు డాక్టర్ సోమనాథ్ ఇలా స్పందించారు.గగన్‌యాన్ మిషన్ ప్రయోగం కాలక్రమం గురించి డాక్టర్ సోమనాథ్ మాట్లాడుతూ.. ఈ ఏడాది కీలక దశలో ఉ ందని, మూడు ముఖ్యమైన ప్రయోగాలు చేపట్టనున్నామని అన్నారు. తొలుత వ్యోమగాములు ఒకరోజు అంతరిక్షంలోకి వెళ్లి.. కక్ష్యలో కొద్దిసేపు గడిపి, తిరిగి భూమికి రావాలి. రెండోది పరికరాలు, అల్గారిథమ్ టెస్టులు నిర్వహించాలి.

# జిల్లా కలెక్టర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పీ



సాదారణ ఐఎఎస్ ల బదిలీలలో బాగంగా రాష్ట్ర ప్రభుత్వం పలువురు ఐఎఎస్ లను బదిలీ చేయగా పశ్చిమగోదావరి జిల్లా కు సి. నాగరాణి, ని నియమిస్తూ ఉత్తర్వులు జారి చేసింది. పశ్చిమగోదావరి జిల్లాకు వచ్చినటువంటి కలెక్టర్ ని జిల్లా ఎస్పీ కలెక్టర్ కార్యాలయం నందు మర్యాదపుర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సంధర్బంగా జిల్లాలో శాంతి భద్రతలకు సంబంధించిన పలు అంశాలపై ఇరువురూ చర్చించడం జరిగింది.

# రాయచోటిలో పెన్షన్ పండగ వాతావరణం

## టిడిపి పట్టణ అధ్యక్షుడు బోనముల ఖాదర్ వలీ



రాయల్ జర్నలిజం (రాయచోటి) జూలై 1 : వృద్ధాప్య పెన్షన్లకు 3 నెలల అరియర్స్ తో పాటు కలిపి ఒకేసారి రూ.7000/-లు అందజేయడం చరిత్రలో ఇదే మొదటిసారి అని తెలుగుదేశం పార్టీ రాయచోటి పట్టణ అధ్యక్షుడు బోనముల ఖాదర్ వలీ అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు జూలై 1వ తేదీ మంగళవారం ఉదయం 6 గంటలకు అన్ని ప్రాంతాలలో అన్ని రకాల పెన్షన్లు పంపిణీ చేయాలని రవాణా, యువజన క్రీడల శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సూచనల మేరకు స్థానిక 24వ వార్డులో నిబోస్ నగర్ నందు కౌన్సిలర్ భారతితో కలిసి బోనముల ఖాదరవల్లి వారి ఆధ్వర్యంలో వార్డు నందలి సభ్యులు అందరికీ పెన్షన్ తోపాటు ఒక స్వీట్ బాక్స్ కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఖాదర్ వలీ మాట్లాడుతూ టిడిపి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చడంతో రాష్ట్రంలో పెన్షన్ల సంక్షేమ పండగ వాతావరణం ఏర్పడిం దని ఆయన అన్నారు. వృద్ధాప్య పెన్షన్లను ఒక్కసారిగా నాలుగు వేల రూపాయలు పెంచడం హర్షణీయమన్నారు. అదేవిధం గా దివ్యాంగుల పెన్షన్ 5000 రూపాయల నుంచి ఒక్కసారిగా 15000 పెంచడం భారతదేశ చరిత్రలో మొట్టమొదటిది అన్నారు. పెన్షన్ల కోసం ఎవరు ఆఫీసులతో తిరగనవసరం లేదని సచివాలయ సిబ్బందికి గాని, మాకు గాని తెలియచేస్తే మీఇంటిదగ్గరేచేరుస్తామన్నారు. ఇలాంటి చక్కటి పథకాన్ని ప్రభు త్వంఏర్పడినెలలోనేప్రవేశపెట్టి నందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రజలు అభినందనలు తెలియ జేసారు అని ఆయన అన్నారు.

# వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని ఘనంగా నిర్వహిద్దాం

- పార్టీ నాయకులకు ప్రతి నిత్యం అండగా ఉంటా
- మాజీ శాసనసభ్యులు కోనా రఘుపతి



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 01 : ఈనెల ఎనిమిదో తేదీన జరగనున్న దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిద్దామని మాజీ డిప్యూటీ స్పీకర్ మాజీ శాసనసభ్యులు కోన రఘుపతి స్పష్టం చేశారు. బాపట్ల వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ ఓటమికి ఒక్క జగన్మోహన్ రెడ్డిని నిందించటం సరికాదన్నారు. జరిగిన అనేక లోపాలను సమీక్ష చేసుకొని ప్రజల కు మరింతగా సంక్షేమాన్ని అందించే విధంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. తాను నిత్యం కార్యకర్తలకు నాయకులకు అందుబాటులో ఉంటానని, దీనిపై ఎవరు అధైర్య పడవద్దు అన్నారు. పార్టీ ప్రతి ఒక్కరికి అండగా ఉంటుందని, ఎవరు దాని గురించి చింతించాల్సిన అవసరం లేదన్నారు. రాష్ట్రస్థాయిలో పార్టీ ఓటమిపై సమీక్ష సమావేశాలు జరుగుతున్నాయని నాయకులు కార్యకర్తలు తెలియజేస్తున్న పలు అభిప్రాయాలను మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిగణలోకి తీసుకుంటున్నారన్నారు. తాను ఎప్పటికీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతం కోసం కష్టపడి పని చేద్దామన్నారు. ఇంతమంది సమీక్ష సమావేశానికి రావడం చాలా సంతోషం అన్నారు బాపట్ల నియోజకవర్గంలో వైసిపి పార్టీ ఎంతో బలంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. ఎనిమిదో తేదీన జరిగే జయంతి కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించడానికి నాయకులు కార్యకర్తలు సంసిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు రాష్ట్రంలో మరల ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని చేసుకోవటానికి ప్రతి ఒక్కరు కూడా కష్టపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సీతారామిరెడ్డి నాయకులు మాడా సుబ్రహ్మణ్యం కృష్ణమూర్తి పట్టణ మండల కన్వీనర్లు రాఘవరెడ్డి కాగిత సుధీర్ బాబు యల్లావుల ఏడుకొండలు, లీల శ్రీనివాస రెడ్డి నారపరెడ్డి,బాజీ, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి మ్యానిఫెస్టోలో పొందుపరిచిన తొలి పెన్షన్ పథకం విజయవంతం : నల్లారి



రాయల్ జోర్నలిజం (వాల్మీకిపురం) జులై 01 : అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించడమే కూటమి పార్టీల లక్ష్యమని, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. కలికిరి, కలకడ, గుఱ్ఱం కొండ, వాల్మీకిపురం, కేవీ పల్లి, పీలేరు నియోజకవర్గ పరిధిలో ఉదయం ఆరు గంటల నుండి సుడిగాలి పర్యటన చేసి గ్రామ, వార్డు, సచివాలయ,క్షేత్ర స్థాయి సిబ్బందితో వృద్ధులు,వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులకు పండుగ వాతావరణంలో పెన్షన్ అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఏ ఆశలు, ఆకాంక్షలతో అయితే మీరు ఓట్లు వేసి గెలిపించారో వాటిని నెరవేర్చడం, పేదల కళ్ళల్లో ఆనందం చూడటమే ప్రధమ కర్తవ్యంగా ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తోందని అన్నారు.%ఎ%సామాజిక పెన్షన్ ప్రదాత, ప్రజా సంక్షేమ పథకాల రారాజు,తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్ పేరు ప్రతిపాదించి "ఎన్టీఆర్ భరోసా" పథకంతో అందజేయడం జరిగిందని అన్నారు. వృద్ధులు, వితంతువులు, వంటరి మహిళలు,ట్రాన్స్ జెండర్, డప్పు కళా కారులకు మూడువేలు ఇస్తున్న పెన్షన్ నాలుగు వేలు, మూడు నెలల బఖాయిలతోపాటు ఏడు వేలు అందిస్తూ, దివ్యాంగులకు మూడు వేలు ఇస్తున్న పెన్షన్ ఆరు వేలు, తీవ్ర అనారోగ్యంతో ఉన్న వారికి 5వేల నుండి 15 వేలు, కిడ్నీ, కాలేయం, గుండె మార్పిడి చేసుకొన్న వారికి 5వేల నుండి 10 వేలకు పెంచి ఇవ్వడం జరిగిందని అన్నారు. కొత్త ప్రభుత్వం ముందు అనేక ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ మీ సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పడిన రోజు నుంచే మీకు మంచి చేయాలనే నిర్ణయం తీసుకోవడం జరిగిందని అన్నారు. పీలేరు నియోజకవర్గ పరిధిలో 42,6,20 మంది లబ్ధిదారులు ఉండగా, ? 28,75,15,500 రూపాయలు అందజేయడం జరిగుతుందని శాసన సభ్యులు కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో 28వర్గాలకు చెందిన 65,18,496 మంది లబ్ధిదారులకు అందజేయడం జరుగు తుందని, 4408 కోట్లరూపాయలను పంపిణీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. పెన్షన్ పెంపు వల్ల ప్రభుత్వంపై అదనంగా 819 కోట్లు భారం పడుతుందని ప్రజా శ్రేయస్సు కోసం నూతన ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని అన్నారు. దేశచరిత్రలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఒక పండుగ వాతావరణం లో పెన్షన్ పథకం చేపట్టడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని అన్నారు. గత ప్రభుత్వం జగన్ రెడ్డి అవినీతి పాలనలో గడచిన మూడు నెలలు తమ వక్ర బుద్ధితో లబ్ధిదారులకు సరిగ్గా పెన్షన్ అందకపోగా కూటమి పార్టీలు, లబ్ధిదారులకోసం గట్టి పోరాటం చేశామని గుర్తు చేశారు. జగన్ రెడ్డి ప్రభుత్వంలో స్కీమ్ లన్నీ స్కాములుగా మారాయని, విమర్శించారు. ఈ కార్యక్రమం అధికారులు, టీడీపీ, బిజెపి, జనసేన, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాలు మహిళా సంఘాలు క్షేత్ర స్థాయిలో అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేయడంతో అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజల నుంచి వస్తున్న అర్జీలను తక్షణమే పరిష్కరించాలి




రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 01 : ప్రజల నుంచి వస్తున్న అర్జీలను తక్షణమే పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది. జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలు పరిష్కరించాలని అర్జీలు సమర్పించారు. ఆన్ లైన్ లో వచ్చిన అర్జీలపై ఆయన సమీక్షించారు. నమోదైన అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డయేరియా పై నిర్లక్ష్యం వద్దు



రాయల్ జోర్నలిజం (వాల్మీకిపురం) జులై 01 : డయేరియా పై నిర్లక్ష్యం వద్దు అని హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ అన్నారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటిస్తే అతిసార(డయేరియా) నియంత్రణ సాధ్యం అవుతుంది. సోమవారం మండలం లోని చింతపర్తి పి.హెచ్.సి.పరిధిలోని తాటిగుంట పల్లి గ్రామములో డాక్టర్ శ్రీవిద్య పర్యవేక్షణ లో తాటిగుంటపల్లి పంచాయతీ కార్యదర్శి రెడ్డి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు అతిసార వ్యాధి పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెల్త్ ఎడ్యుకేటర్ రఫీ మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణం లో మార్పులు వచ్చినందున వర్షాలు పడుట, మామిడి పళ్లు సీజన్ కావడం మరియు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత లోపించడం వల్ల నీళ్ల విరోచనాలు ప్రబలడం జరుగుచున్నది అన్నారు. వర్షాభావ పరిస్థితులు వల్ల కొత్త నీళ్లు వల్ల కలుషిత మవుతు న్నాయని అన్నారు. కావున నీటిని కాచి వడపోసుకుని త్రాగాలని, మల విసర్జనకు మరుగుదొడ్లు ఉపయోగిం చుకోవాలని, చేతుల శుభ్రత పాటించాలని, ఇంటి పరిసరా లను పరిశుభ్రంగా ఉంచుకో వాలని, త్రాగు నీటి వనరులు కలుషితం చేయరాదని తెలిపా రు. అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో, ఆరోగ్య కేంద్రాల్లో ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్స్ అందుబాటులో ఉ న్నాయని తెలిపారు. ఈకా ర్యక్రమంలో ఎమ్.ఎల్. హెచ్.పి.వనిత,ఎ. ఎన్. ఎమ్ రెడ్డెమ్మ ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫిర్యాదులను చట్ట పరిధిలో విచారించి పరిష్కరించాలి



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 01 : ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను చట్ట పరిధిలో విచారించి త్వరితగతన పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన 45 మంది ఫిర్యాదిదారులు వారి సమస్యలను జిల్లా ఎస్పీ కి స్వయంగా విన్నవించుకున్నారు. ఎస్పీ వారి సమస్యలను విని, అర్జీలను పరిశీలించి, చట్ట పరిధిలో విచారించి త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశిం చారు. ఎస్పీ మాట్లాడుతూ ప్రతి సోమ వారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. ప్రజలు స్వయంగా వచ్చి తమ సమస్యలను అర్జీల రూపంలో తెలియజేయవచ్చునని తెలిపారు. ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరిస్తామన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చే ఫిర్యాదులను చట్ట పరిధిలో విచారించి త్వరితగతిన పరిష్కరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డిఎస్పి సిహెచ్. మురళీకృష్ణ, ఇన్స్పెక్టర్ సిహెచ్.సింగయ్య, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చౌక ధరకే నిత్యవసర వస్తువులను ప్రభుత్వం సరఫరా



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 01 : పేదలందరికీ చౌక ధరకే నిత్యవసర వస్తువులను ప్రభుత్వం సరఫరా చేస్తుందని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ చామకూరి శ్రీధర్ తెలిపారు. పీవీపాలెం మండలం అల్లాపురం గ్రామంలో డి ఎం యు వాహనం ద్వారా నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన సోమవారం పరిశీలించారు. లబ్ధిదారుల వేలిముద్రలు, తూకాలు వేయడం, సంబంధిత దస్త్రాలను ఆయన నిశితంగా పరిశీలించారు. నిత్యావ సర సరుకులు లబ్ధిదారులకు చేరేలా అధికారులు పర్యవేక్షిం చాలన్నారు. ఎట్టి పరిస్థితులలో పక్కదారి పట్టరాదన్నారు. పేదలం దరూ ప్రభుత్వం సరఫరా చేసే నిత్యవసర వస్తువులను సద్వినియో గం చేసుకోవాలని చెప్పారు. ఆయన వెంట జిల్లా పౌర సరఫరా లశాఖ అధికారి విలియమ్స్, తహసిల్దార్ స్ఫూర్తి, తదితరులు ఉన్నారు.

# ప్రజలకిచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం సమర్ధంగా అమలు చేస్తుంది



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 01 : ప్రజలకిచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం సమర్ధంగా అమలు చేస్తుందని ఏపీ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ నగదు పంపిణీ కార్యక్రమాన్ని బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గంలో మంత్రి సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. రేపల్లె, నిజాంపట్నం మండలాలలో ఉదయం 6 గంటల నుంచే ఆయన పర్యటించారు. పింఛన్ పథకం లబ్ధిదారులైన వృద్ధులు, వితంతువులు, విభిన్న ప్రతిభావంతులు, తదితరులకు జిల్లా ఇంఛార్జి కలెక్టర్ చామకూరి శ్రీధర్ తో కలిసి ఆయన చేతుల మీదుగా నగదు అందజేశారు. నిజాంపట్నం మండలం ఎనిమిదవ వార్డులోని జల్సా బజార్ లో మంత్రి, జిల్లా ఇంఛార్జి కలెక్టర్ కలసి పర్యటించారు. లబ్ధిదారుల ఇంటికి వెళ్లి వారితో మాట్లాడారు. మీకిచ్చిన హామీ తక్షణమే అమలు చేస్తూ ఒక్కొక్కరికి రూ.7000 లు చొప్పున నగదు అందజేస్తున్నట్లు మంత్రి సత్య ప్రసాద్ చెప్పారు. పింఛన్ పెంపుతో ప్రజలు ఎంతో ఆనందంగా ఉన్నారన్నారు. అక్రమాలు జరగకుండా నివారించడానికే పూర్తిగా ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా పింఛన్ సొమ్ము అందిస్తున్నట్లు వివరించారు. ఎవరికి ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. రూ.మూడు వేల నుంచి రూ.నాలుగు వేల వరకు పింఛన్ సొమ్ము పెంచినట్లు వివరించారు. లబ్ధిదారులకు రావాల్సిన అరియర్స్ తో కలిపి రూ.7000 చొప్పున పంపిణీ చేస్తున్నామన్నారు. విభిన్న ప్రతిభావంతులు, అభాగ్యులను ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. లబ్ధిదారులకు కష్టం తెలియకుండా ఇంటి వద్దకే అధికారులు వచ్చి నగదు అందజేస్తున్నారని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ సొమ్ము పంపిణీ ప్రక్రియ బాపట్ల జిల్లాలో సజావుగా సాగుతుందని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ చామకూరి శ్రీధర్ చెప్పారు. కేవలం ఉద్యోగుల ద్వారానే లబ్ధిదారులకు పింఛన్ సొమ్ము అందజేస్తున్నామన్నారు. ఈ ప్రక్రియను ఉద్యోగులంతా జయప్రదంగా ముగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రేపల్లె ఆర్డిఓ హేలా షారోన్, ఎంపీడీవో, తహసిల్దార్, తదితరులు పాల్గొన్నారు.

# సమర్ధవంతంగా నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణి

రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 01 : ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి నగదు అందజేస్తున్నామని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ చామకూరి శ్రీధర్ తెలిపారు. నూతన ప్రభుత్వం పెంచిన పింఛన్ నగదు పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ శ్రీధర్, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ కలిసి బాపట్లలో సోమవారం ప్రారంభించారు. బాపట్ల మండలం పాండురంగాపురంలోని దివ్యాంగులు, వృద్ధుల గృహాలకు స్వయంగావెళ్లి లబ్ధిదారులకు నగదు అందించారు. అభాగ్యులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తుందన్నారు. జిల్లాలో 2,33,100 మంది లబ్ధిదారులకి 9,500 మంది ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా పింఛన్ సొమ్ము పంపిణీ చేస్తున్నామన్నారు. ఉదయం 6 గంటల నుంచి జిల్లా వ్యాప్తంగా పింఛన్ సొమ్ము పంపిణీ జరుగుతుండగా, ప్రజా ప్రతినిధులంతా భాగస్వాములయ్యారన్నారు. 11 కేటగిరీలలోని లబ్ధిదారులకు మూడు నుంచి నాలుగు వేల రూపాయల వరకు నగదు పెరిగిందన్నారు. ఏప్రిల్, మే, జూన్ నెలలలో పెరిగిన





అరియర్స్ రూ.3 వేలు కలిపి మొత్తం రూ.7000 వేలు చొప్పున అందించడం శుభ పరిణామం అన్నారు. దివ్యాంగులకు రూ.మూడు వేల నుంచి రూ.6 వేలకు పింఛన్ పెరిగిందన్నారు. గత నెలలో రూ.67 కోట్లు నగదు పింఛన్ పంపిణీ చేయగా, ప్రస్తుతం పెరిగిన సొమ్ముతో జులైలో రూ.157 కోట్ల నగదు పంపిణీ జరుగుతుందన్నారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు ఉత్పన్నంగాకుండా ప్రభుత్వం నేరుగా లబ్ధిదారులకే అందిస్తుందని వివరించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నెరవేర్చుకుంటూ జయప్రదంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ అందిస్తున్నామని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు. సమాజంలో నిరాదరణ గురైన వారందరికీ ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పింఛన్ నగదు పెంచి ఇస్తుందన్నారు. రాష్ట్రమంతా పండుగ వాతావరణంలో పింఛన్ పంపిణీ ప్రక్రియ జరుగుతుందన్నారు. కూటమి ద్వారా ఏర్పడిన ప్రభుత్వంతో ప్రజలకు మేలు జరుగుతుందని ఆయన వివరించారు. ప్రజలకు ఇచ్చిన హామీ నేడు నెరవేరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్డిఓ జి.రవీందర్, తహసిల్దార్ శ్రావణ్ కుమార్, ఎంపీడీవో పి.విజయ్ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## పండుగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

### లబ్ధిదారులకు పెన్షన్లు అందజేస్తున్న రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జి సుగవాసి బాలసుబ్రమణ్యం



రాయల్ జర్నలిజం ( రాజంపేట ) జూలై 1 : 2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకుని ఈనెల నుండే రూ. 4000 పెన్షన్ మరియు గడిచిన మూడు నెలల కాలానికి పెంచిన 1000 రూపాయలు చొప్పున 3000 రూపాయలు కలిపి మొత్తం 7000 రూపాయలు నేడు 01-07-2024వ తేదీ సోమవారం నాడు రాజంపేట నియోజకవర్గం,మండలంలో, సిద్ధవటం, వీరబల్లి, సుండుపల్లి,ఒంటిమిట్ట, మండల గ్రామపంచాయతీ ఊటుకూరు, పాలకొండ్రాయినిపల్లి,ఇంకా పలు గ్రామాల్లో అధికారులు, సర్పంచ్ లు, కూటమి పార్టీ నేతలతో కలసి ఫించన్ ను లబ్ధిదారుల ఇంటికే వెళ్లి లబ్ధిదారుడుని శాలువా పూలమాలతో సత్కరించి సామాజిక భద్రత ఫించన్ రూ.7000, వికలాంగులకు రూ. 6000, శాశ్వతంగా బెడ్ మీద ఉండే వారికి రూ. 15000 అందజేస్తున్న రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యం. ఈ కార్యక్రమాన్ని ముందుగా రాజంపేట మండలం, ఊటుకూరు గ్రామపంచాయతీలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి పింఛన్ ల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో సుగవాసి బాలసుబ్రమణ్యంని శాలువాలు గజమాలలతో ఘనంగా సత్కరించి స్వీట్స్ తినిపించి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జీలు, యూనిట్ ఇన్చార్జులు, భూత్ ఇన్చార్జులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు మరియు అధికారులు, సచివాలయ సిబ్బంది, సర్పంచ్ లు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## గుమ్మేపల్లి కల్లమడి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పండుగ



రాయల్ జర్నలిజం ( శింగనమల ) జులై 01 : శింగనమల మండలం గుమ్మేపల్లి కల్లుమడి పంచాయతీ గ్రామంలో శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశానుసారం గుమ్మేపల్లి సర్పంచ్ దేగల లలితమ్మ అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి టిడిపి నాయకుల సమక్షంలో పెంచిన పెన్షన్లు 4వేలు ఏప్రిల్, మే, జూన్ నెలలకు కలిపి 3వేలు మొత్తంగా ?7000/-, దివ్యా%శీ%గులకు ?6000/-, కిడ్నీ బాధితులకు ?10,000/-, శాశ్వత వికలాంగులకు ?15,000/- ఇంటింటికి తిరిగి పింఛన్ పంపిణి చేశారు గుమ్మేపల్లి గ్రామంలో ఎంపీడీవో వెంకటరమణ, పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది. పింఛన్ దారులకు చెప్పిన మాటను నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ధన్యవాదములు తెలిపారు. సంక్షేమం అభివృద్ధిలో తెలుగుదేశం పార్టీ ఎప్పుడు ముందుంటుందని నాయకులు తెలిపారు చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో అధికారులు, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఇంటింటికి పింఛన్లు పంపిణి చేసిన ఎమ్మెల్యే శ్రావణి శ్రీ



రాయల్ జర్నలిజం ( శింగనమల) జూలై 01 : నియోజకవర్గం పరిధిలోని బుక్కరాయసముద్రం మండలము సొంత గ్రామమైన సిద్ధరాంపురంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం కింద పింఛన్ లబ్ధిదారులకు ఇంటింటికి వెళ్లి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణి శ్రీ మాట్లాడుతూ ఎన్నికల హామీలలో ఒక్కటైనా పెన్షన్ పెంపు గురించి ముఖ్యమంత్రి గా ప్రమాణస్వీకారం తర్వాత సంతకం చేసి ప్రజల నమ్మకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నిలబెట్టారు.దేశంలోనే ఇంటింటికి పింఛన్లు స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇవ్వడం గర్వించదగ్గ విషయమని పేర్కొన్నారు. పేద వారి కళ్ళల్లో ఆనందం,సంతోషం చూడటమే ముఖ్యమంత్రి అజెండా అని పేర్కొన్నారు.గ్రామంలోని లబ్ధిదారులకు ఎమ్మెల్యే బండారు శ్రావణ శ్రీ, టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్,ఇంటింటికి వెళ్లి పింఛన్లు ఇచ్చారు.ఇచ్చిన మాట అమలు చేసి పింఛను పెంపు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు అవ్వతాతలు, వితంతు మహిళలు ధన్యవాదాలు తెలిపారు.

# కొత్త నేర చట్టాలతో ప్రజల హక్కులకు విఘాతం

- పోలీసులకు అపరిమిత అధికారాలు కట్టబెట్టిన కొత్త నేర చట్టాలు!
- జీవించే హక్కును కాలరాచేవిగా కొత్త నేర చట్టాలు



రాయల్ జర్నలిజం ( రాయచోటి ) జూలై 1 కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త నేరచట్టాలు ప్రజల హక్కులను హరించే విధంగా ఉన్నాయని వాటి అమలు తక్షణం ఆపివేయాలని భారత న్యాయవాదుల సంఘం కడప ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ టి.ఈశ్వర్ , రాయచోటి బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి. రెడ్డయ్య డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త నేరచట్టాల ను జూలై 1 నుండి అమలు చేస్తున్న సందర్భంగా వారు అంబేద్కర్ ఫ్లెక్సీ వద్ద సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగా తీసుకొచ్చిన చట్టాలు ఏవైనప్పటికీ అప్పటివరకు ఉన్న చట్టాల కంటే మెరుగ్గా ఉండాలి కానీ కొత్త నేర చట్టాలు ప్రజల జీవించే హక్కును కాలరాచే విధంగా ఉన్నాయని ఈ చట్టాలను అమలు తక్షణం ఆపేయాలని వారు డిమాండ్ చేశారు. 95 శాతం వరకు పాత సెక్షన్లను నంబర్లు మార్చడం ఐపిసి , సి ఆర్ పి సి, ఎవిడెన్స్ యాక్ట్ లకు దేశ ప్రజలందరికీ సంబంధం లేని భాషలో పేర్లు పెట్టి గందరగోళపరిచే విధంగా ఉన్నాయని వీటిని అర్థం చేసుకోవడానికి మరో 20 సంవత్సరాలు పట్టే అవకాశం ఉందని అన్నారు. నిపుణులతో కానీ పార్లమెంటులో గాని సరైన పద్ధతిలో చర్చించకుండానే చట్టాలను తయారు చేశారని వారన్నారు. ఇండ్ల స్థలాల కోసం మిగులు భూముల పంపకాల కోసం పోరాటం చేసేవారు , ప్రజల సమస్యలపై పోరాటమే నేరంగా.పరిగణించబడుతుందని పోరాడే ప్రజాసంఘాలు, కార్మిక సంఘాలు, రైతు సంఘాలు, విద్యార్థి యువజన తదితర సంఘాలు అందులో పనిచేసే కార్యకర్తలు నాయకులు నేరస్థులవుతారని వారికి బేడీలు వేసి న్యాయస్థానం ఎదుట హాజరు పరుస్తారని ఈ చట్టం చెబుతోందని వారన్నారు. ప్రజల హక్కులను హరించే ఉండే ప్రభుత్వ విధానాలను విమర్శించే కవులు, కళాకారులు ,మేధావులు నేరస్తులు అవుతారని వీరి చర్యలు టెర్రరిస్టు చర్యలుగా ఈ చట్టంలో వర్ణించబడ్డాయని వీరు ప్రజల కోసం చేసే పనులన్నీ కూడా నేరాలుగా పరిగణించి ఐదు సంవత్సరముల నుండి జీవితకాలం వరకు శిక్షలు విధించే విధంగా ఈ చట్టాలు ఉన్నాయని తెలిపారు. పోలీసు అధికారి ఇచ్చే ఆదేశాలను వినకపోతే 24 గంటలు నిర్బంధించవచ్చునని ,అనుమానం మీద పోలీసులు 24 గంటల పాటు పౌరులను నిర్బంధించవచ్చునని ఈ చట్టం చెబుతోందని ఇది ప్రస్తుతం ఉన్న చట్టాలకు విరుద్ధమని ఉన్నత న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పులకు విరుద్ధమని వారు అన్నారు. 33 రకాల నేరాలకు కొత్తగా తీసుకొచ్చిన నేర చట్టంలో జైలు శిక్ష లను పెంచారని తెలిపారు. నేరాన్ని బట్టి శిక్షను ఖరారు చేసే న్యాయవ్యవస్థ యొక్క విచక్షణ అధికారాన్ని కొత్త నేర చట్టం తొలగించిందని దీన్నిబట్టి న్యాయవ్యవస్థ పై అధిపత్యాన్ని చలాయించడం కోసమేనని ఈ చట్టాన్ని తీసుకొచ్చారని వారన్నారు. బ్రిటిష్ కాలంలో దేశద్రోహం కింద నమోదు చేసే సెక్షన్ 120 %ూ% రాజ్యాంగ విరుద్ధమని ఈ సెక్షన్ పై సుప్రీంకోర్టు స్టే విధించినప్పటికీ నూతన నేర చట్టంలో సెక్షన్ 150 గా ముందుకు తీసుకొచ్చి దీనికి మరింత పదును పెట్టి ప్రజల హక్కుల హరించే విధంగా చేశారని తీవ్రంగా విమర్శించారు. సత్వర న్యాయం కోసం కొత్త నేర చట్టాలను రూపొందించామని కేంద్రం చెప్పడం హాస్యస్పదంగా ఉందన్నారు. దేశంలో ఇప్పటివరకు ఐదు కోట్ల వరకు కేసులు పెండింగ్లో ఉన్నాయని ఈ కేసులు పరిష్కారం చేయాలంటే న్యాయమూర్తుల సంఖ్యను ఇప్పటికంటే పది రెట్లు పెంచి మండల స్థాయి వరకు న్యాయస్థానాలు విస్తరించాలని అప్పుడే సత్వర న్యాయం జరుగుతుందని అలా చేయకుండా చట్టాలను కఠిన తరం చేయడం పలానా తేదీలోపు కేసులు పరిష్కారం కావాలని నిబంధన పెట్టినంత మాత్రాన న్యాయమూర్తులకు అనవసర పని ఒత్తిడి పెరగడం తప్ప ప్రయోజనం ఉండదని వారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ఇలాంటి చట్టాలతో మనం నాగరిక సమాజాన్ని కోరుకుంటున్నామా? ఆటవిక సమాజాన్ని కోరుకుంటున్నామా? అనే అనుమానం కలుగుతోందని అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త నేర చట్టంలో ఇంకా చాలానే హక్కులను హరించే విధంగా ఉన్నాయని వీటిని అమలు చేయడం తక్షణం ఆపకపోతే రాజ్యాంగాన్ని గౌరవించే ప్రతి ఒక్కరు కూడా దేశవ్యాప్త ఆందోళన ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాయచోటి బార్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి డి నాగముని, సీనియర్ న్యాయవాదులు రాజ్ కుమార్ రాజు ఆనంద్ కుమార్ ధనుంజయ్ కుమార్ కృష్ణయ్య హెూమయోన్ బాషా, ప్రజా సంఘాల నాయకులు రామాంజనేయులు అక్బర్ అలీ పామయ్య న్యాయవాదులకు మద్దతుగా పాల్గొన్నారు.

## దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయండి



రాయల్ జర్నలిజం ( రాయచోటి ) జూలై 01 : జులై 4వ తేదీన జరిగే దేశవ్యాప్త కేజీ నుండి పిజి విద్యాసంస్థల బందును జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు, ఎస్ఎఫ్ఐ అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు రమణ పిలుపునిచ్చారు. స్థానిక అన్నమయ్య జిల్లా కేంద్రంలోని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నీట్ పరీక్షను రద్దు చేసి ఎన్టిఏ ఏజెన్సీ సంస్థను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్.టి.ఏ) విడుదల చేసిన నీటి పరీక్ష ఫలితాలలో దేశవ్యాప్తంగా 67 మంది విద్యార్థులకు 720 మార్కులకు 720 రావడం అందులో ఆ ఆరుగురు విద్యార్థులు హర్యానాలోని ఒకే సెంటర్ కి సంబంధించిన వారు కావడం అనేక అనుమానాలు కలిగిస్తున్నదని అన్నారు. తక్షణమే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించి మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవలే విడుదలైన నెట్ పరీక్ష ఫలితాలలో పేపర్ లీకేజ్ జరిగిందని మొన్నటి రోజున నెట్ పరీక్షను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడం జరిగింది, మరి నీట్ పరీక్ష పేపర్ లీకేజ్ జరిగిందని దోషులుగా ఉండేవారు ఒక్కొక్క విద్యార్థి దగ్గర 30 నుంచి 40 లక్షలు వసూలు చేశామని చెబుతున్నప్పటికీ నీట్ పరీక్ష ను ఎందుకు రద్దు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కేంద్ర ప్రభుత్వం పైన మండిపడ్డారు. తక్షణమే కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని పేర్కొన్నారు. నీట్ పరీక్షలలో విద్యార్థులకు మైనస్ మార్కులు కూడాక ఉండడం జరుగుతుంది కానీ 720 కి 720 మార్కులు ఎలా సాధ్యమవుతాయని ప్రశ్నించారు. వైద్య విద్యను వ్యాపారంగా మార్చే విధంగా నీట్ పరీక్షలలో పేపర్ లీకేజ్ చేసి వాళ్ళ విద్యాసంస్థలకు సంబంధించిన వారిని ఫస్ట్ మార్కులు తీసుకురావడం కోసం పేపర్ లీకేజ్ కు పాల్పడడం సరైనది కాదన్నారు. పేద మధ్య తరగతి విద్యార్థులు ఎంతో కష్టపడి చదివిన వారు ఇలా పేపర్ లీకేజ్ చేసి మార్కులు రావడంతో కష్టపడిన వారు ఎంతో బాధపడుతున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి నీట్ పరీక్షా పేపర్ లీకేజ్ పై సమగ్ర విచారణ జరిపించి నీట్ పరీక్షను రద్దుచేసి మళ్ళీ నిర్వహించాలని, ఎన్ టి ఏ సమస్తను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షల నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు కార్తీక్, సురేష్, రమణ, రాము, మురళి ,హరిబాబు తదితరులు పాల్గొన్నారు

## కురబలకోట మండలంలో పెన్షన్ ల పంపిణీ



రాయల్ జర్నలిజం ( కురబలకోట) జూలై 1 : మండలంలోని కడప క్రాస్ పంచాయతీ తూర్పు హరిజనవాడ, ఏనుమలవారిపల్లి, పుల్లగురవారిపల్లి, బొడిమీదపల్లి, పెన్షన్ ల కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా బి సి సెల్ అధ్యక్షుడు సురేంద్ర యాదవ్ మాట్లాడుతూ మండలంలోని పెన్షన్ కు అర్హత అయిన ప్రతి ఒక్కరికి ఇస్తామని,ఇంకా రానివారికి వారివారి అర్హతను బట్టి కచ్చితంగా ఇస్తామని,మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల పక్షపాతి అని కొనియాడారు. మండల అధ్యక్షుడు వై జి సురేంద్ర మాట్లాడుతూ మండలంలో అర్హులందరికీ పెన్షన్ ఇస్తామని మండలంలో మొట్టమొదటిగా పెన్షన్ల పండుగ వాతావరణం ఏర్పడిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలో వచ్చినరోజే పండుగ సంబరాలు చేసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, వి ఆర్ ఓ ,పంచాయతీ కార్యదర్శి, తెలుదేశం నాయకులు,ఆనంద రెడ్డి,జయరామి రెడ్డి ,దాముదర్ ,బూతు ఇంచార్జ్ డి భాస్కర్, నాగరాజ, గంగరాజు, శ్యామ్ రాజ్, వెంకటరమణ,అంజి, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.


## పేదవారి సంక్షేమం సామాజిక భద్రతకే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు

### స్వయంగా పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ యం. అభిషిక్త్ కిషోర్




రాయల్ జర్నలిజం ( లక్కిరెడ్డిపల్లె ) జూలై 1 : లక్కిరెడ్డిపల్లె మండలం అనంతపురం గ్రామం ఈడిగపల్లిలో లబ్ధిదారుల ఇంటి వద్ద జరుగుతున్న రూ.7 వేల ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ యం. అభిషిక్త్ కిషోర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలో ఉన్న పింఛనుదారులు ఎంతమంది, ఇప్పటివరకు ఎంతమందికి పంపిణీ చేశారు, రసీదు తీసుకుంటున్నారా, పంపిణీలో లబ్ధిదారుల ఐరీష్ లేదా వేలిముద్రలు బాగా పడుతున్నాయా, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి ఎన్టీఆర్ భరోసా కింద జూలై నెల పింఛను రూ. 4వేలు, ఏప్రిల్, మే, జూన్ నెల పింఛను పెంపు రూ. 3వేలు కలిపి మొత్తం రూ. 7వేలు పింఛను అందిందా అని ఆరా తీశారు. ఉదయం 6 గంటల నుంచే గ్రామంలో ఇళ్ల వద్దకు వచ్చి అధికారులు పింఛను అందిస్తున్నారని... ఇచ్చిన మాట ప్రకారం నేడు పెంచిన పింఛన్ తో కలిపి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేయడం పట్ల ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని లబ్ధిదారులు సంతోషంగా పేర్కొంటూ తమ హర్షాన్ని వెలిబుచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలోని వి. జ్యోతికి వితంతు పెన్షన్, సి విశ్వనాథ్ కు వృద్యాప్య పింఛను కింద రూ. 7వేలు చొప్పున లబ్ధిదారులకు కలెక్టర్ స్వయంగా పింఛను అందజేశారు. ఇకపై ప్రతినెల రూ. 4వేలు పింఛను అందజేస్తారని, ప్రభుత్వం అందజేస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి సత్యనారాయణ, ఎంపీడీవో వెంకటరామిరెడ్డి, ఎక్స్ ఎంపీటీసీ, మండల ఇన్చార్జి మదన్ మోహన్, సచివాలయ మహిళా పోలీస్ రజని, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో వైద్యులకు సన్మానం



రాయల్ జర్నలిజం ( రాయచోటి ) జులై 1 : లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో సాయి ఇంజనీరింగ్ కళాశాల నందు వైద్యుల దినోత్సవం సందర్భంగా వైద్యులకు ఘనంగా సన్మానించడం జరిగిందని అధ్యక్షులు లయన్ శివారెడ్డి తెలిపారు అనంతరం లయన్ శివా రెడ్డి మాట్లాడుతూ ప్రజల ప్రాణాలు కాపాడుతూ నిరంతరం విశేష సేవలు అందిస్తున్న వైద్యులను సన్మానించుకోవడం గర్వకారమని తెలిపారు అనంతరం ప్రముఖ వైద్యులు బయ రెడ్డి మాట్లాడుతూ వైద్యులు బీసీ రాయి జన్మదినం మరియు వర్ధంతి సందర్భంగా వారు రాజకీయంగా మరియు వైద్య పరంగా ప్రజలకు ఎంతో సేవ చేశారని వారి సేవల జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం జులై 1 వ తేదీన వైద్యుల దినోత్సవంగా జరుపుకుంటున్నామని ఇలాంటి మహనీయులను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అలాగే విద్యార్థిని విద్యార్థులు యోగ మరియు ధ్యానం చేసి ఆరోగ్యంగా ఉండాలని విద్యార్థినీ విద్యార్థులు మీ ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు విని గొప్ప స్థాయిలో ఉండి మీ తల్లిదండ్రులకు గొప్ప పేరు తేవాలని తెలిపారు అనంతరం జిల్లా జి ఎల్ టి కోఆర్డినేటర్ లయన్ హరినాథ్ రెడ్డి సీనియర్ లయన్స్ సభ్యులు నారాయణ రెడ్డి మాట్లాడుతూ వైద్యులు మనకు కనిపించే ప్రత్యక్ష దేవుళ్ళని వారిని మనం గౌరవించాలని అలాగే విద్యార్థిని విద్యార్థులు ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో మెలగాలని తమకు తోచినంత ప్రజలకు సేవ సేవ చేయాలని తెలిపారు వైద్యులు రమాదేవి,బయ రెడ్డి,లయన్ నారాయణ రెడ్డి,లయన్ మహేశ్వర్ రాజు,ఉషా రాణి,లయన్ అరుణ్,లయన్ భరత్,మాధవిలత లను సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ లయన్ మహమ్మద్,మాజీ అధ్యక్షులు లయన్ చాన్ బాషా,ఉపాధ్యక్షులు లయన్ హరీష్ చంద్ర,కార్యదర్శి లయన్ ఇందాద్ అహ్మద్, కోశాధి కారి కిషోర్ కుమార్ రెడ్డి,సాయి ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ సుధాకర్ రెడ్డి మరియు కళాశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ఖో ఖో దినోత్సవ సందర్భంగా క్రీడాకారులు ర్యాలీ




రాయల్ జర్నలిజం (జే పంగులూరు) జులై 1 : అంతర్జాతీయ ఖో ఖో దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన పంగులూరులో ఆదివారం ఉదయం ఖో ఖో క్రీడాకారులు ర్యాలీ నిర్వహించారు. స్థానిక మాగుంట సుబ్బరామిరెడ్డి మరియు బాచిన నారాయణమ్మ జూనియర్ కళాశాల నుండి ర్యాలీ పంగులూరు బస్టాండ్ సెంటర్ వరకు సాగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఖో ఖో అసోసియేషన్ కార్యదర్శి మేకల సీతారామిరెడ్డి మాట్లాడుతూ, ఖో ఖో క్రీడకు పంగులూరు ఎంతో ప్రాధాన్యతనిస్తుందని, ఇక్కడ నుండి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ, స్థాయిలలో అనేకమంది క్రీడాకారులు తయారయ్యారని అన్నారు. స్థానిక గ్రామస్తులు పెద్దల సహకారంతో గత 30 సంవత్సరాలుగా ఇక్కడ ఖో ఖో క్రీడా దినదినాభివృద్ధి చెందిందని చెప్పారు. ఎస్ ఆర్ ఆర్ ఖో ఖో అకాడమీ ఏర్పాటు చేసి క్రీడాకారులను తయారు చేస్తున్నామని, పంగులూరు గ్రామ ఖో ఖో క్రీడకు చిరునామాగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో అనేకమంది ఖో ఖో క్రీడాకారులు పాల్గొన్నారు.

# మండలంలో పండగ వాతావరణం లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు : ఎమ్మెల్యే షాజాహాన్ బాషా

రామసముద్రం.జులై 1 రాయల్ జర్నలిజం: రామసముద్రం మండలం లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పండగల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే షాజాహాన్ బాషా హాజరయ్యారు. కూటమి అధికారంలోకి వస్తే 3000 నుంచి 4000 పెంచుతామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే అవ్వ తాత లకు పెన్షన్ పంపిణీ చేశారు,టిడిపి,బిజెపి జనసేన సచివాలయ సిబ్బందితో ఉదయం ఆరు గంటల నుంచి మండలంలో అవ్వతాతలకు నేరుగా వెళ్లి 7000 పెన్షన్ పంపిణీ స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు.ఎమ్మెల్యే షాజాహాన్ బాషా మాట్లాడుతూ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం అవ్వ తాతలకు మూడు వేల నుంచి నాలుగు వేల రూపాయలు పెంచుతూ ఏప్రిల్ మే జూన్ నెలలకి 1000 రూపాయలు తో కలిపి ఏడు వేల రూపాయలను ఇవ్వడం జరిగిందన్నారు. మనసున్న ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల మేనిఫెస్టో లో చెప్పిన సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసి తీరుతారన్నారు.అలాగే చౌక్కాండ్ల పల్లె గ్రామంలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్



కళ్యాణ్, ఎమ్మెల్యే షాజాహాన్ చిత్ర పటాలకు మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి పెన్షన్ లబ్ది దారులకు పెన్షన్ కార్యక్రమం నిర్వహించిన మండల టిడిపి అధ్యక్షులు విజయ్ గౌడ్ హర్షం వ్యక్త పరుస్తూ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ బిజెపి నాయకుల కు కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే కేసి పల్లి,మినికి,ఆర్ నడుంపల్లి, పెద్ద కురపల్లి, చెంబకూర్ గ్రామం పంచాయతీలలో ఎమ్మెల్యే షాజాహాన్ బాషా కు ఘన స్వాగతం పలికి పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు విజయకుమార్ గౌడ్,కొండూరు నారాయణ రెడ్డి, తిప్పన్న ప్రశాంత్ రెడ్డి,అన్సర్ బాషా,శివశంకర, రాజేష్, కోవా కృష్ణకుమార్, టేక్ పల్లె రమణ, చంద్రారెడ్డి రైస్ మిల్ వెంకటరమణరెడ్డి,హరినాథ్ రెడ్డి,రెడ్డిశేఖర్, బందెల శివ, ప్రదీప్ రెడ్డి,డాక్టర్ శివకుమార్ రెడ్డి కృష్ణ మోహన్,నర్సరీ శీన,అల్తాఫ్ బాషా,బాబాసాబ్,డిష్ కృష్ణప్ప జావేద్,రమేష్,కిట్ట,ఎల్ శివ, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# మాది సాధింపుల ప్రభుత్వం కాదు... ప్రజల ఆకాంక్షలు సాధించే ప్రభుత్వం



(మొదటి పేజీ తరువాయి)

ఉండే పనులు చేసి, వారి మన్ననలు పొందడమే ముఖ్యం. ప్రతి నిమిషం రాష్ట్ర శ్రేయస్సు కోసం, క్షేమం కోసం పని చేస్తాను. రక్షిత మంచినీరు, ఉపాధి అవకాశాలు, సాగునీటి కాలువల పూడిక తీతలు వంటివి చేసి ప్రజలకు దగ్గర కావాలనేది నా ఆకాంక్ష.

**పంచాయతీరాజ్ వ్యవస్థను నాశనం చేశారు**

కీలకమైన పంచాయతీరాజ్ శాఖను తీసుకొని ఆ శాఖలో జరిగిన ముఖ్య విషయాలను అధికారులను అడిగి తెలుసుకుంటుంటే గత ప్రభుత్వంలో జరిగిన అరాచకాలు బయటపడుతున్నాయి. పంచాయతీరాజ్ నిధులు ఏమయ్యాయో, ఎలా దారి మళ్లించారో కూడా అంతుపట్టడం లేదు. లోతుల్లోకి వెళ్లి సమీక్షిస్తుంటే అధికారులు చెబుతున్న విషయాలు విస్తుగొలిపేలా ఉంటున్నాయి. చిన్నచిన్న మరమ్మతులకు, నిర్మాణాలకు వారు పెట్టిన ఖర్చులు దారుణంగా ఉన్నాయి. పంచాయతీరాజ్ లో చక్కగా పని చేసే అధికారులున్నాయి. వారిని సరైన రీతిలో ఉపయోగించుకోవడంలోనే తప్పులు జరిగాయి. వీటిని సరిదిద్దాలి. పంచాయతీరాజ్ లో పునరుత్తేజం నింపాలి. సమగ్రంగా వ్యవస్థకు జీవం పోయాలి.

**నా ఆఫీసుకి కొత్త ఫర్నిచర్ వద్దు... అవసరమైతే నేనే కొనుగోలు చేసుకొంటా**

సమీక్షల్లో భాగంగా ఒక్కో శాఖ ఆర్థిక స్థితిని పరిశీలిస్తుంటే అప్పులు పేరుకుపోయి ఉన్నాయి. పంచాయతీరాజ్ లో జరిగిన నిధుల దుర్వినియోగం, మళ్లింపు.. ఆ ఫలితంగా నిధుల లేమిని వాస్తవంగా చూసిన తర్వాత నాకు జీతం వద్దని అధికారులతో చెప్పాను. తొలుత జీతం తీసుకొని పని చేస్తాను అని చెప్పాను. అయితే అప్పులతో మునిగిపోయిన శాఖ బాధ్యతలు చూస్తూ నేను జీతం తీసుకోవడం భావ్యం కాదు అనుకున్నాను.

**పొల్యూషన్ ఆడిట్ లెక్కలు తీస్తున్నాము**

రాజకీయాల్లోకి డబ్బు కోసమో, పదవి కోసమో నేను రాలేదు. ప్రజల కోసం పని చేయాలనే దృఢమైన సంకల్పంతో వచ్చాను. ప్రజలు ఆశీర్వదించి ఉప ముఖ్యమంత్రి పదవి ఇచ్చారు. నాకు రాజకీయాల్లో డబ్బు అవసరం లేదు. నా సొంత డబ్బులను ఖర్చుపెట్టుకొనే రాజకీయాలు చేశాను.. ప్రజలకు సాయం అందించాను. ఇప్పుడు కీలకమైన శాఖలు చూస్తూ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న వేళ ఒకటే చెబుతున్నాను.

**రుషికొండ తవ్వేసి రాజమహల్ కట్టారు**

అప్పుల్లో ఉన్న రాష్ట్రంలో రూ.600 కోట్లు ఖర్చుపెట్టి రుషికొండను తవ్వేసి మరీ రాజమహల్ కట్టారు. ఇప్పుడు అది ఎందుకు పనికిరాకుండా అయింది. ఖర్చుపెట్టిన డబ్బంతా బూడిదలో పోసిన పన్నీరే అయింది. గత ప్రభుత్వంలోని పెద్దలు చెబుతున్నట్లు విదేశీ అతిథుల కోసం కట్టామని చెబుతున్నారు. వారి కోసం ఇంత ఖర్చు చేయాల్సిన అవసరం ఏమిటి..? వైసీపీ ప్రభుత్వంలో విశాఖలో కట్టిన రాజప్రసాదం డబ్బుతో ఓ జిల్లా సమగ్ర అభివృద్ధి సాధ్యమయ్యేది. ఓ జిల్లాకు పెట్టాల్సిన డబ్బు ఓ కోటకు పెట్టారు. ఇలాంటివి రాష్ట్రంలో ఎన్నో జరిగాయి. వాటిని తవ్వి బయటకు తీస్తుంటే విస్తుపోవడం మొదట మా వంతు అవుతుంటే... తర్వాత ప్రజల వంతు అన్నట్లు ఉంది. గత ప్రభుత్వంలో జరిగిన విచ్చలవిడి అక్రమాలకు తెరపడాలి. ప్రజలకు అవసరం అయ్యే మార్పులు అన్ని వ్యవస్థల్లో రావాలి.

**తప్పు చేసిన వారికి శిక్ష పడాలి**

నేను, చంద్రబాబు మాట్లాడుకుంటున్నపుడు రాష్ట్రంలో మొదట వ్యవస్థలను బలోపేతం చేయాలని సమష్టిగా అనుకున్నాం. ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కాకినాడలో వరుస తనిఖీలు చేస్తున్నపుడు బయటపడుతున్న అక్రమ రేషన్ బియ్యం వైసీపీ మాఫియా ఎంత బలంగా ఉందో చాటిచెబుతోంది. నేను ఎన్నికలప్పుడు కాకినాడ మాఫియా గురించి చెప్పాను. ఇప్పుడు తనిఖీల్లో భాగంగా వేల మెట్రిక్ టన్నుల అక్రమ రేషన్ బియ్యం బయటపడుతుంటే ప్రజలు కళ్లారా చూస్తున్నారు.

**ప్రతీ రూపాయికీ సమాధానం చెప్పాలి:** నేను సినిమాల్లో వచ్చిన రెమ్యునరేషన్ అకౌంట్లను ఎప్పుడూ క్షుణ్నంగా చూడలేదు. పన్ను ఎంత కట్టాలి..? ఎక్కడ సంతకం పెట్టాలి అని అడిగి ముగించేవాడిని. పాలనలోకి వచ్చాక ప్రజా ఖజానా నుంచి ఎంత మేర ప్రజాధనం వినియోగం అయింది.. పక్కదారి పట్టించారు... దుర్వినియోగం అనే అన్ని అంశాలను అధికారులు చెబుతుంటే గంటలకు గంటలు వాటిని పరిశీలిస్తున్నాను. వింటున్నాను. నాకున్న సందేహాలను మళ్లీ తీర్చాలని అధికారులను అడుగుతున్నాను. అధికారులు కూడా నన్ను వేరుగా అనుకోవద్దు. కచ్చితంగా ప్రజలకు చెందిన ప్రతి రూపాయికి సరైన సమాధానం చెప్పాలనే కాంక్షతోనే నేను ప్రతి విషయాన్ని తెలుసుకుం టున్నాను. రోడ్లు వేయాలని చూస్తే నిధులేవీ లేకుండా మొత్తం ఊడ్చేశారు. దీనిపై ప్రజలకు నిజానిజాలు తెలియజేసేందుకు ప్రయత్నిస్తున్నాం. కూటమికి ఓటు వేసిన ప్రతి ఒక్కరూ గర్వించేలా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలన్నదే మా లక్ష్యం. ఈ సమావేశంలో కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, కాకినాడ జిల్లా కలెక్టరు షణ్మోహన్ సగిలి, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ, పిఠాపురం నియోజకవర్గం జనసేన సమన్వయకర్త మర్రెడ్డి శ్రీనివాసరావు, పిఠాపురం బీజేపీ ఇంఛార్జి కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సామాజిక భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ పంపిణీ

భీమవరం ,జూలై 1 (రాయల్ జర్నలిజం): పేద ప్రజల సామాజిక భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ పంపిణీ చేస్తున్నదని జిల్లా కలెక్టర్ సి. నాగరాణి లబ్ధిదారులకు అన్నారుసోమవారం జిల్లా కలెక్టర్ సి.నాగరాణి పశ్చిమగోదావరి జిల్లా పాలకోడేరు మండలం కుముదవల్లి గ్రామంలోని ఎస్సీ పేటలో నిర్వహించిన ఎన్టీఆర్ పెన్షన్ భరోసా కార్యక్రమంలో పాల్గొని, లబ్ధిదారులకు స్వయంగా పింఛన్ నగదును అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సి.నాగరాణి మాట్లాడుతూ జూన్ నెల పింఛన్ రూ.4000/-లతో పాటు, ఏప్రిల్ నుండి జూన్ వరకు మూడు నెలల ఏరియన్స్ ఒక వెయ్యి రూపాయలు చొప్పున మొత్తం రూ.7,000/- లు ఇంత పెద్ద మొత్తంలో అందజేస్తున్న నగదును సద్వినియోగం చేసుకోవాలన్నారు. పింఛన్ డబ్బులు వైద్య ఖర్చులకు, అవసరాలకు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇచ్చిన నగదు సరైన రీతిలో సద్వినియోగం చేసుకున్నప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందన్నారు. వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తున్నదన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఇంత పెద్ద మొత్తాన్ని ఒక్కసారే అందుకోవడం నాకు ఎంతో సంతోషంగా ఉందని, ప్రభుత్వ పాలకులకు మా దీవెనలు ఉంటాయని ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు కలెక్టర్ తో సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కొద్దిసేపు లబ్ధిదారులతో ముచ్చటిస్తూ ఫంక్షన్ నగదును సద్విని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కుముదవల్లి గ్రామస్తులైన గుమ్మళ్ళ కుమారికి తీవ్ర అనారోగ్యం కారణంగా రూ.15,000/



- లు, తేలి మార్తమ్మకు దివ్యాంగుల పెన్షన్ రూ.6000/- లు, వృద్ధాప్య పెన్షన్లు తేలి యోహాన్ కు రూ.7,000/- లు, కటికతల చంద్రావతికి రూ.7,000/- లు పింఛన్ నగదును జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. పాలకోడేరు మండలంలో 9,390 మందికి రూ.6.07 కోట్లు పింఛన్లుగా ఈరోజు అందజేయడం జరుగుచున్నదన్నారు. అలాగే జిల్లాలో 2,32,885 మంది పెన్షన్ దారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం ద్వారా జూలై నెలకు రూ.155.71 కోట్లు ఈ రోజు కార్యక్రమం ద్వారా అందజేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో అర్హులైన పెన్షన్ దారులకు ఈరోజు ఒకటో తేదీ ఉదయం 6.00 గంటలకే ఇంటింటికి పెన్షన్లు పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. జిల్లాలోని 2,32,885 మంది పింఛన్దారులకు జూన్ నెల వరకు రూ.69.05 కోట్లు పంపిణీ కాగా, జూలై నెలలో 15 రకాల పింఛన్దారులకు అదనంగా పెంచిన మొత్తంతో కలిపి రూ.97.69 కోట్లు, 10 రకాల పింఛన్దారులకు ఏప్రిల్ మాసం నుండి రూ.1000/- లు చొప్పున ఏరియల్ మూడు నెలలకు రూ.3,000/- కలిపి మొత్తం రూ.58.01 కోట్లు వెరసి మొత్తం రూ.155.71 కోట్లు ఈరోజు జూలై 1న పంపిణీ జరుగుచున్నదన్నారు. మహిళా డప్పు కళాకారులు, మత్స్యకారులు, వృద్ధులు, వృద్ధ కళాకారులు, ఒంటరి మహిళలు, టాడీ టాపర్స్, సాంప్రదాయ చెప్పులు కుట్టేవారు, ట్రాన్స్ జెండర్స్, నేత కార్మికులు, వితంతువులకు రూ.3,000/- నుండి రూ.4,000/- లకు పెంచడం జరిగిందని, జూన్ నెల రూ.4,000/- లతో పాటు, ఏరియల్ రూ.3,000/- లు వెరసి మొత్తం రూ.7,000/- పంపిణీ జరుగుచున్నదని తెలిపారు. అలాగే వికలాంగులకు, మల్టీ డిఫార్మీసీ లెప్రసీ దారులకు రూ.3,000/- ల నుండి రూ.6,000/- లు, కిడ్నీ, లివర్, హార్ట్ మార్పిడి రోగులకు రూ.5,000/- నుండి రూ.10,000/- లు, పక్షవాతం వచ్చిన వ్యక్తి చక్రాల కుర్చీ లేదా మంచానికి పరిమితమైన వారికి, తీవ్రమైన మస్కులర్ డిస్ట్రోఫీ కేసులు మరియు ప్రమాద బాధితులకు, రూ.10,000/- లు నుండి రూ.15,000/- లు పెంచిన మొత్తం అందజేస్తున్నామన్నారు. అలాగే ఇతర తొమ్మిది రకాల పెన్షన్ దారులకు యధావిధిగా గత మాసంలో చెల్లించిన మొత్తాన్ని ఈ నెలలో కూడా చెల్లించడం జరుగుచున్నదని వివరించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, ఏపీవో టీ.మురళీకృష్ణ, తాహాసిల్దార్ నాగార్జున, ఇంచార్జ్ ఎంపీడీవో శ్రీనివాసరాజు, గ్రామ సర్పంచ్ భూపతి రాజు కృష్ణంరాజు, ఉప సర్పంచ్ వడ్లపూడి బాబ్జి, స్థానిక నాయకులు మధుసూధన రాజు, బలరామకృష్ణంరాజు, గోపాల కృష్ణంరాజు,పాలకోడేటి శ్రీనివాస్,పిట్టి, తదితరులు పాల్గొన్నారు.

# డీఎన్నార్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏపీ ఈఏపీసెట్ 2024 కళాశాల ప్రవేశాల ఎంపిక కొరకు హెల్ప్ డెస్క్ ప్రారంభం

భీమవరం ,జూలై 1 (రాయల్ జర్నలిజం):భీమవరం ,జూలై 1 (దిక్సూచి టైమ్స్):స్థానిక డీఎన్నార్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ఏపీ ఈఏపీసెట్ కళాశాల ప్రవేశాల ఎంపిక కొరకు హెల్ప్ డెస్క్ ను కళాశాల అధ్యక్షులు గోకరాజు వెంకట నరసింహ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎన్నార్ కళాశాల అధ్యక్షులు శ్రీ గోకరాజు వెంకట నరసింహ రాజు గారు మాట్లాడుతూ భీమవరం మరియు పరిసర ప్రాంత విద్యార్థులు ఏపీ ఈఏపీసెట్ ద్వారా ఇంజనీరింగ్ కళాశాల ఆప్షన్ ల ఎంపిక కొరకు ఈ హెల్ప్ డెస్క్ ఉపయోగించుకోవాలని కోరారు. డీఎన్నార్ ఇంజనీరింగ్ కళాశాల పేద ,బడుగు, బలహీన మరియు అన్ని వర్గాల ఉపయోగార్థం ఇటువంటి సేవలను ఉచితంగా వినియోగించుకోవాలని తెలిపారు. కళాశాల కార్యదర్శి శ్రీ గాదిరాజు సత్యనారాయణరాజు (బాబు) మాట్లాడుతూ ఏపీ ఈఏపీసెట్ అర్హత సాధించిన ప్రతి విద్యార్థి ఈ హెల్ప్ డెస్క్ కు వచ్చిఇంజనీరింగ్ కళాశాలలో ప్రవేశాలకు మరియు ఆప్షన్ ఎంట్రీకి సంబంధించిన సేవలను ఈ హెల్ప్ డెస్క్ ద్వార ఉపయోగించుకోవాలని కోరారు.

# చట్టాలపై ప్రతి ఒకరు అవగాహన కలిగి ఉండాలి

## ఎస్సై చంద్రశేఖర్



రామసముద్రం.జులై 1 రాయల్ జర్నలిజం.మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయ ముందు ఎస్సై చంద్రశేఖర్ నూతన చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఎస్సై చంద్రశేఖర్ మాట్లాడుతూ మండల ప్రజలకు పలు సలహాలు అవగాహన కల్పించారు.ప్రజలు గొడవలకు దూరంగా ఉండాలి అన్నారు. అన్నదమ్ముల కలిసి మెలిసి ఉండాలని కోరారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.మహిళలు, దివ్యాంగులు, దీర్ఘకాల వ్యాదులతో బాధ పడుతున్న వారితో పాటి 15ఏళ్ల లోపు పిల్లలు,60ఏళ్లకు మించి వయస్సు ఉన్నవారు పోలీస్ స్టేషన్ రావాల్సిన అవసరం లేదన్నారు. వారు నివసిస్తున్న చోటే పోలీస్ ల సాయం చేస్తారన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్సై చంద్రశేఖర్ పోలీస్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు ఉద్యోగులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపు చేస్తూ వెంటనే జీవో జారీ చేయాలి



రాయల్ జర్నలిజం (రాయచోటి ) జూలై 01 : ఎన్డీఏ కూటమి ఎన్నికల మేనిఫెస్టో 2024 హామీ మేరకు తక్కువ జీతం పొందే కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కన్సాలిడేటెడ్ ఉద్యోగులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ద్వారా పొందే లబ్ధిని వర్తింపజేస్తూ జీవోను వెంటనే జారీ చేయాలని ఏపి డియస్సి కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగుల జేసీ రాష్ట్ర కన్వీనర్ యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి సోమవారం ఒక ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత అయిదేళ్ల పాలనలో ప్రధాన వ్యవస్థలన్నీ విధ్వంసం అయ్యాయని ,ముఖ్యంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు, అవమానాలకు గురైయ్యారని, వారి గౌరవాన్ని పునః ప్రతిష్టింప చేసి పూర్తి అనుకూల వాతావరణంలో వారు పనిచేసేలా తగు చర్యలు చేపడతామని చెప్పిన మాటను నిలబెట్టుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.అలాగే సీపీయస్/జీపీయస్ విధానాన్ని పునఃసమీక్షించి ఆమోదయోగ్యమైన పరిష్కారానికి కృషి చేస్తామన్న హామీని అమలు చేయాలని ఆయన కోరారు. అదే విధంగా ఉద్యోగులకు మెరుగైన పీఆర్సి అమలు చేస్తామని ,అలవెన్స్ పేమెంట్స్ పైన కూడా పున:పరిశీలన చేస్తామని, ప్రభుత్వ ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఐఆర్ ప్రకటిస్తామన్న హామీని వెంటనే ఆచరణలో పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ఉద్యోగులకు, పెన్షనర్ను ప్రతి నెలా 1వ తారీఖున జీతాలు, పెన్షన్లు చెల్లిస్తామని హామీ,వీరికి రావాల్సిన బకాయిలు కూడా చెల్లించే ఏర్పాటు చేయబడుతుందనే హామీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు.పెన్షనర్స్ కార్పొరేషన్ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే తక్కువ జీతాలు పొందే అవుట్సోర్సింగ్, కాంట్రాక్టు, కన్సాలిడేటెడ్ ఉద్యోగులకు ప్రభుత్వ పథకాలు తప్పనిసరిగా వర్తింపు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదే విధంగా వాలంటీర్ల గౌరవ వేతనం రూ.5 వేల నుంచి రూ.10 వేలకు పెంపు విషయంలో కూడా వెంటనే సానుకూలమైన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# 7 వేల పించన్లు ఇంటింటికి పంపిణీ చేసిన టిడిపి నాయకులు



రాయల్ జర్నలిజం ( శింగనమల ) జూలై 01 : రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ భరోసా 7000 రూపాయలు పెన్షన్ కార్యక్రమం శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాలతో బండమీదపల్లి టిడిపి నాయకుల ఆధ్వర్యంలో శి%శీ%గనమల మండలం బండమీద పల్లి పంచాయతీ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చంద్రబాబు నాయుడుకి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న బండమీద పల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కాయల రమణ యాదవ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు చద్రాయుడు, చెన్నయ్య,వడ్డే నెట్టికంటి, కురుబ ప్రతాప్, తెలికి వెంకటరాముడు, కాయల జయరాముడు, ఆది, గోపాల్, సూరి, రాముడు, అధికారులు,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దోమ కుట్టిన తర్వాత ఎన్ని రోజుల తర్వాత డెంగ్యూ వస్తుంది.. నివారించడం ఎలా..?

వర్షాకాలం మొదలైంది. ఈ సీజన్‌లో ఆరోగ్యంపై దృష్టిపెట్టాల్సిన అవసరం ఉంది.. సీజనల్ వ్యాధులతోపాటు డెంగ్యూ ప్రమాదం పొంచిఉంటుంది..వాస్తవానికి డెంగ్యూ ఆడ ఈజిప్టి (ఏడెస్ జాతి దోమ) దోమల ద్వారా వ్యాపిస్తుంది. ఈ దోమల జీవితకాలం కేవలం ఒక నెల మాత్రమే. కానీ ఈ కాలంలో అవి 500 నుంచి 1000 దోమలకు జన్మనిస్తాయి. ఈ దోమలు మూడు అడుగులు మాత్రమే ఎగరగలవు. ఈ కారణంగా అవి మనిషి దిగువ అవయవాలను మాత్రమే టార్గెట్ గా ఉంచుకుంటాయి.. ఈ దోమలు కాటేస్తే.. తీవ్రమైన జ్వరంతోపాటు.. పలు సమస్యలు ఎదురవుతాయి..

# జాతీయ ఇంజనీరింగ్ కాలేజీల్లో సీట్లు పెరిగినా..కంప్యూటర్ సైన్స్ కే డిమాండ్




హైదరాబాద్: జాతీయ ఇంజనీరింగ్ కాలేజీల్లో ఈసారి సీట్లు భారీగా పెరిగాయి. ఇప్పటివరకూ రెండు దశల కౌన్సెలింగ్ చేపట్టారు. వీటిల్లో 59,917 సీట్లు అందుబాటులోకి వచ్చాయి.గత ఏడాది 57,152 సీట్లు మాత్రమే ఉన్నాయి. దీంతో పోలిస్తే ఈ సంవత్సరం 2,765 సీట్లు పెరిగాయి. ఐఐటీల్లో స్వల్పంగా సీట్లు పెరిగితే, ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీలు, ప్రభుత్వ నిధులతో నడిచే జాతీయ కాలేజీల్లో కొత్త కోర్సులను చేర్చారు. వీటిల్లోనూ ఎక్కువగా కంప్యూటర్ సైన్స్ కోర్సులే ఉన్నాయిమరికొన్ని కోర్సులకు అనుమతి రావాల్సి ఉంది. కొన్ని జాతీయ కాలేజీల్లో కొత్త కోర్సులతో ప్రత్యేక సెక్షన్లు ఏర్పాటు చేసే వీలుంది. దీంతో ఆఖరి దశ కౌన్సెలింగ్ నాటికి మరికొన్ని సీట్లు అందుబాటులోకి వచ్చే వీలుంది. దీనిపై త్వరగా నిర్ణయం వెల్లడించాలని అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఒకవైపు సీట్లు పెరిగినా... ప్రధాన కాలేజీల్లో డిమాండ్ మాత్రం తగ్గలేదు. ముఖ్యంగా కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ కోసం అన్ని ప్రాంతాల్లోనూ విద్యార్థులు పోటీ పడుతున్నారు. జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో మంచి ర్యాంకు సంపాదించిన వారి మధ్య కూడా ఈసారి పోటీ కన్పిస్తోంది.


**జాతీయ స్థాయిలో డిమాండ్**

జాతీయ ఇంజనీరింగ్ కాలేజీల్లో, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ (సీఎస్ఈ)కు భారీగా డిమాండ్ కన్పిస్తోంది. జాయింట్ సీట్ అలకేషన్ అథారిటీ (జోసా) కౌన్సెలింగ్‌లో ఇది స్పష్టంగా కన్పిస్తోంది. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)ల్లో ఎక్కువ మంది సీఎస్ఈకే దరఖాస్తు చేశారు. గత ఏడాది కన్నా కటాఫ్ పెరిగినప్పటికీ టాప్ కాలేజీల్లో పోటీ మాత్రం ఈసారి కాస్త ఎక్కువగానే కన్పిస్తోంది. వాస్తవానికి దేశంలోని 23 ఐఐటీల్లో గత ఏడాది 17,385 ఇంజనీరింగ్ సీట్లు ఉంటే, ఈ సంవత్సరం 17,740 సీట్లు అందుబాటులోకి వచ్చాయి.జాతీయ కాలేజీల్లోనూ ఈసారి కొన్ని కొత్త కోర్సులను ప్రవేశ పెడుతున్నారు. వీటిల్లో కొన్నింటికి అనుమతులు రాగా.. మరికొన్నింటికి రావాల్సి ఉంది. ఆఖరి దశ కౌన్సెలింగ్ వరకూ ఎన్ఐటీల్లో సీట్లు పెరిగే వీలుందని అంచనా వేస్తున్నారు. ఇప్పటివరకూ ఉన్న సమాచారం ప్రకారం 121 విద్యాసంస్థల్లో ఈ ఏడాది 59,917 సీట్లు భర్తీ చేయబోతున్నారు. ఇప్పటికే రెండు దశల కౌన్సెలింగ్ పూర్తికాగా, మరో మూడు దశలు ఉంది.

**టాప్ కాలేజీల్లోనూ...**

దేశంలోని ప్రధాన ఐఐటీలు, ఎన్ఐటీల్లో కంప్యూటర్ సైన్స్‌కు పోటీ ఎక్కువగా ఉంది. అయితే, దూర ప్రాంతాలు, ఈశాన్య రాష్ట్రాల్లోని జాతీయ ఇంజనీరింగ్ కాలేజీల్లో పెద్దగా పోటీ కన్పించలేదు. ఈ ప్రాంతాల్లో లక్షల్లో ర్యాంకులు వచ్చిన వాళ్లకూ సీట్లు దక్కుతున్నాయి. తిరుపతి ఐఐటీలో సీట్లు ఈసారి 244 నుంచి 254కు పెరిగాయి. అయితే, సీఎస్ఈ ఓపెన్ కేటగిరీలో బాలురకు 4,522, బాలికలకు 6,324ర్యాంకు వరకే సీట్లు వచ్చాయి. ఈసారి ఇక్కడ నాలుగేళ్ల ఇంజనీరింగ్ ఫిజిక్స్ కోర్సును అందుబాటులోకి తెచ్చారు. అయినప్పటికీ సీఎస్ఈ వైపే పోటీ కన్పించింది. వరంగల్ ఎన్ఐటీలో కూడా సీట్లు 989 నుంచి 1049కు పెరిగాయి. ఇక్కడ 60 సీట్లతో ఏఐ అండ్ డేటా సైన్స్ కోర్సును ప్రవేశ పెట్టారు.అయితే, సీఎస్ఈకి ఇక్కడ బాలురకు ఓపెన్ కేటగిరీలో 201, బాలికలకు 3,527 ర్యాంకు వరకే సీట్లు వచ్చాయి. ఐఐటీ గ్యాంధీనగర్‌లో 288 నుంచి 370కు గత ఏడాదే పెంచారు. ఈసారి కొత్తగా 30 సీట్లు అదనంగా ఇచ్చారు. ఇక్కడ కూడా 90 శాతం మంది సీఎస్ఈకే దరఖాస్తు చేశారు. ఐఐటీ బాంబే 1,358 నుంచి 1,368కి, ధార్వాడ్‌లో 310 నుంచి 385కు, భిలాయ్‌లో 243 నుంచి 283కు, భువనేశ్వర్‌లో 476 నుంచి 496కు, ఖరగ్‌పూర్‌లో 1,869 నుంచి 1,889కి, జోథ్‌పూర్‌లో 550 నుంచి 600కు, పట్నాలో 733 నుంచి 817కు, గువాహటిలో 952 నుంచి 962కు సీట్లు పెరిగాయి. ఈ పెరిగిన సీట్లతో పోలిస్తే సీఎస్‌సీ కోసం పోటీ పడిన విద్యార్థుల సంఖ్య రెట్టింపు కన్పిస్తోంది.

# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త.. ఒక్కొక్కరి ఖాతాలో రూ.2 లక్షలు.. ఎలాగంటే?



అమరావతి :కొత్తగా కేంద్రంలోకి అధికారంలోకి వచ్చిన మోదీ ప్రభుత్వం మీద సామాన్యలతో పాటు.. అన్ని రంగాల వారికి పెద్ద ఎత్తున ఆశలు ఉన్నాయి. మరీ ముఖ్యంగా ఉద్యోగులకు సంబంధించి కొన్ని కీలక అంశాలు పెండింగ్‌లో ఉన్నాయి.ఇక ఈ నెల అనగా జూలైలో కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయి బడ్జెట్‌ని ప్రవేశపెట్టనుంది. నిర్మలమ్మ సమర్పించబోయే పద్దు మీద సామాన్యులతో పాటు అన్ని వర్గాల వారు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఇక ఉద్యోగులైతే.. కనీసం ఈ బడ్జెట్‌లో అయినా తమ డిమాండ్లు నెరవేర్చాలని కోరుకుంటున్నారు. వారి ఆశలు ఫలిస్తే.. పెండింగ్‌లో ఉన్న అంశాలపై క్లారిటీ వస్తే.. ఉద్యోగులు ఒక్కొక్కరి ఖాతాలో 2 లక్షల రూపాయల నగదు జమ కానుంది. ఆ వివరాలు..కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం నుంచి డియర్‌నెస్ అలవెన్స్ (డీఏ), డియర్‌నెస్ రిలీఫ్(డీఆర్)లు భారీగా బకాయిలున్నాయి. కరోనా సమయంలో సుమారు 18 నెలలకు చెందిన డీఏ, డీఆర్‌లను కేంద్ర ప్రభుత్వం అప్పట్లో నిలిపివేసింది. ఇవన్నీ అవుట్ స్టాండింగ్ అలవెన్సులుగా మిగిలిపోయాయి. వీటిని చెల్లించాలని ఎప్పటి నుంచో ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. 2020 జనవరి నుంచి 2021 జూన్ వరకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాల్సిన డీఏ, డీఆర్‌లను ప్రభుత్వం చెల్లించలేదు. ఉద్యోగులు, పెన్షనర్లు కలుపుకుని ఏకంగా కోటి మందికి పైగా డీఏ, డీఆర్ బకాయిలు చెల్లించాల్సి ఉంది. ఈ క్రమంలో వీటిని చెల్లించాలని కోరుతూ ఉద్యోగ, పెన్షనర్ సంఘాలు ప్రధాని నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేశాయి. ఇదే విషయంపై గతంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు లేఖ రాశాయి.ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం.. వీరి విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించి పాత బకాయిలు చెల్లించేందుకు అంగీకరిస్తే.. ఒక్కొక్క ఉద్యోగి సుమారు 2 లక్షల రూపాయల వరకు ప్రయోజనాలు పొందుతారు. దీని ప్రకారం అత్యల్పంగా లెవల్ 1 ఉద్యోగుల డీఏ ఎరియర్లు రూ.11,800–రూ.37,554 గా ఉంది. అలానే లెవల్ 13 ఉద్యోగుల ఎరియర్లు రూ.1,23,100–రూ.2,15,900 గా ఉంది. ఇక అందరికన్నా అత్యధికంగా లెవల్ 14 ఉద్యోగుల డీఏ ఎరియర్లు రూ.1,44,200–2,18, 200 రూపాయలుగా ఉంది.కేంద్ర ప్రభుత్వం ఏడాదికి రెండు సార్లు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ చెల్లిస్తుంటుంది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పబ్లిక్ సెక్టార్ ఉద్యోగులు, పెన్షనర్లకు డీఏ చెల్లింపు ఉంటుంది. ఉద్యోగుల లివింగ్ ఖర్చులకు ఇవి ఉపయోగపడుతుంటాయి. మరి ఈ బకాయిలపై మోదీ సర్కార్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

# ఐటీ రిటర్నులు ఫైల్ చేస్తే కలిగే ప్రయోజనాలు తెలుసా?



అమరావతి : గత ఆర్థిక సంవత్సరానికి గానూ ఆదాయపు పన్ను రిటర్నులను దాఖలు చేసేందుకు సమయం వచ్చేసింది.జులై 31 లోగా ఈ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుంది. నిర్దేశించిన పరిమితికి మించి ఆదాయం ఉన్నప్పుడు.. నిర్ణీత శ్లాబుల్లో పన్ను చెల్లించాలి. నిబంధనల మేరకు ఆదాయపు పన్ను రిటర్నులనూ సమర్పించాలి.ఆదాయపు పన్ను పరిధిలోకి రానివారూ రిటర్నులు దాఖలు చేయొచ్చు. అంతేకాదు నిర్ణీత గడువులోగా రిటర్నులు ఫైల్ చేయడం వల్ల కొన్ని ప్రయోజనాలు ఉన్నాయి. అవేంటో చూద్దాం.రుణం కోసం లేదా వీసా దరఖాస్తు సమయంలోనూ పన్ను రిటర్నులు ఉపయోగపడతాయి. బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలకు రుణం మంజూరుకోసం ఆదాయ రుజువు సమర్పించాల్సి ఉంటుంది.అందుకు రిటర్నులు సాయపడతాయి. దీంతో పాటు వీసా దరఖాస్తు సమయంలో ఐటీఆర్ సమర్పించడం వల్ల వీసా జారీ అవకాశాలు పెరుగుతాయి.ఐటీఆర్ ఫైల్ చేయడం వల్ల ఒక ఆర్థిక సంవత్సరంలో వచ్చే నష్టాలను తదుపరి సంవత్సరానికి జత చేయొచ్చు. అంటే పాత నష్టాలను భవిష్యత్తు ఆదాయానికి జతచేసి పన్ను భారాన్ని తగ్గించుకోవచ్చన్నమాట.ముఖ్యంగా స్టాక్ మార్కెట్ లేదా ఇతర వెంచర్లలో పెట్టుబడులు పెట్టే వారికి ఇది ప్రయోజనకరంగా ఉంటుంది.ఐటీ రిటర్నులు గుర్తింపు రుజువుగా ఉపయోగపడతాయి. ఏదైనా అధికారిక పత్రాల కోసం దరఖాస్తు చేసుకోవాలంటే ఈ పత్రాలు ఐడెంటిటీ ప్రూఫ్‌గా ఉపయోగించుకోవచ్చు.నిర్దిష్ట సమయంలో ఐటీఆర్‌లను ఫైల్ చేసే వ్యక్తి క్రెడిట్ ప్రొఫైల్ మెరుగవుతుంది. క్రెడిట్ బ్యూరోలు క్రెడిట్ యోగ్యతను అంచనా వేసే సమయంలో దీన్ని పరిగణనలోకి తీసుకుంటాయి.

**దీంతో తక్కువ వడ్డీకే రుణాలు పొందొచ్చు.**

వ్యాపారాల కోసం, ప్రభుత్వ టెండర్ల కోసం బిడ్డింగ్ చేయాలన్నా.. ఐటీఆర్ ఫైల్ చేయడం కీలకం. రుజువుగా ఇది ఉపయోగపడుతుంది. అంతే కాదు టెండర్లను గెలుచుకొనే అవకాశాన్ని పెంచుతుంది.ఐటీఆర్ ఫైల్ చేయడం వల్ల సమగ్ర ఆదాయ వివరాలు మీ దగ్గర ఉంటాయి. ఇది ఒకరకంగా ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడంలో ఉపయోగపడుతుంది. ఆదాయం, ఖర్చులు, పెట్టుబడులు వంటివి చూసుకుని భవిష్యత్‌కు తగిన ప్రణాళికలు రూపొందించుకోవచ్చు.వ్యక్తి సంపాదించిన ఆదాయం, మూలధన లాభాలు తదితరాలపైన నిబంధనల మేరకు పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ఆదాయం పొందినప్పుడు

# సారథి పాలిట అదృష్టంగా మారిన జగన్ నిర్ణయం




అమరావతి : అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉన్నా అవమానాలు తప్పలేదు. ఐదేళ్లలో ఒకటి రెండు సార్లు తప్ప కనీసం ముఖ్యమంత్రిని కలిసే అవకాశం కూడా ఇవ్వలేదు.ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా పనిచేసినా, రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చినా పెద్దగా ప్రాధాన్యత దక్కలేదు. చివరకు అవమానకర పరిస్థితుల్లో పార్టీ నుంచి నిష్క్రమించాల్సి వచ్చింది.కృష్ణా జిల్లా పెనమలూరు వైసీపీ మాజీ ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి ఎన్నికలకు ముందు టీడీపీలో చేరారు. నూజివీడు నుంచి పోటీ చేసి గెలిచి ఏకంగా మంత్రి కూడా అయ్యారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మంత్రిగా పనిచేసిన పార్థసారథి 2014లో మచిలీపట్నం ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. 2019లో పెనమలూరు నుంచి పోటీ చేసి గెలుపొందారు.ఉమ్మడి కృష్ణా జిల్లాలో సీనియర్ నాయకుడిగా ఉన్నా వైసీపీలో సారథికి అవమానాలు తప్పలేదు. 2014లో ఓటమి తర్వాత ఏపీ రాజధాని విజయవాడలో ఏర్పాటయ్యాక సుదీర్ఘ కాలం పార్టీ కార్యకలాపాలు సారథికి సంబంధించిన స్థలంలోనే సాగింది. విజయవాడ నగరం నడిబొడ్డున ఉన్న విశాలమైన స్థలంలో పార్థసారథికి వారసత్వంగా వచ్చిన భూమి ఉంది. ఆ స్థలాన్ని గతంలో వైఎస్ కుటుంబం నుంచి సారథి తండ్రి కేపీ రెడ్డయ్య యాదవ్ కొనుగోలు చేశారనే ప్రచారం కూడా ఉంది.విజయవాడ స్వరాజ్య మైదాన్ ఎదురుగా ఉన్నా దాదాపు రెండున్నర ఎకరాలకు పైబడిన స్థలం కోట్లాది రుపాయల ఖరీదు చేస్తుంది. ఈ స్థలం వ్యవహారంలోనే వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డికి పార్థసారథికి మధ్య దూరం పెరిగినట్టు సన్నిహితులు చెబుతారు. 2014లో వైసీపీ ఓటమి పాలైన తర్వాత ఆ పార్టీ కార్యకలాపాలను ఏపీలో విజయవాడ కేంద్రంగా నడిపించాలని భావించినపుడు సారథి తన సొంత స్థలంలో తాత్కలిక కార్యాలయాన్ని ఏర్పాటు చేయడానికి అనుమతించారు. 2019 ఎన్నికలకు ముందే దానిని తాడేపల్లికి తరలించారు.2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి వర్గంలో చోటు దక్కుతుందని సారథి భావించారు. ఆయనతో పాటు మంత్రులుగా పనిచేసిన బొత్స, పెద్దిరెడ్డి వంటి వారికి అవకాశం దక్కినా సారథికి మాత్రం ఆ ఛాన్స్ దక్కలేదు. మంత్రి వర్గ విస్తరణ సమయంలో సారథికి ప్రభుత్వ విప్ పదవి ఇస్తామని జగన్ హామీ ఇచ్చినా దానిని నిలబెట్టుకోలేదు.ఆ తర్వాత అనూహ్యంగా సారథికి తాడేపల్లిలో ఎంట్రీ కూడా నిలిచిపోయింది. దీనికి విజయవాడ ఎంజి రోడ్డులో ఉన్న స్థలమే కారణమని సన్నిహితులు చెబుతున్నారు. విజయవాడ స్థలాన్ని వైసీపీ కార్యాలయం కోసం ఇవ్వాలని కోరినా సారథి సుముఖత చూపకపోవడంతో ఆయన్ని కలిసేందుకు కూడా అనుమతించ లేదని తెలుస్తోంది. అదే సమయంలో జగనన్న ఇళ్ల నిర్మాణం కోసం భూసేకరణలో అక్రమాలకు పాల్పడ్డారని విస్తృత ప్రచారం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న కాలనీలకు స్థల సేకరణలో భారీగా అక్రమాలు జరిగినా, సారథికి వ్యతిరేకంగా మాత్రమే ప్రచారం జరిగింది.కోట్లాది రుపాయల విలువైన భూమిని దక్కించుకోడానికి తీవ్ర స్థాయిలో ఒత్తిడి చేసినట్టు ప్రచారం జరిగింది. చివరకు ఎన్నికలకు ముందే పెనమలూరు టిక్కెట్ ఇచ్చేది లేదని తేల్చేయడంతో సారథి తన దారి తాను చూసుకున్నారు. కృష్ణాజిల్లా నూజివీడు నుంచి పోటీ చేసి గెలిచారు. అనూహ్యంగా మంత్రి వర్గంలో చోటు దక్కించుకున్నారు. వైసీపీ మరోసారి టిక్కెట్ ఇచ్చినా గెలిచే అవకాశాలు ఉండేవి కాదు. జగన్ చేసిన ఉపకారంతో టీడీపీ నుంచి గెలిచి కూటమి ప్రభుత్వంలో మంత్రి పదవి దక్కించుకున్నారని సారథి వర్గం చెబుతోంది.

# వాలంటీర్లపై సంచలన వ్యాఖ్యలు..!



అమరావతి : ఆంధ్రప్రదేశ్లో గత ప్రభుత్వం వైసిపి వాలంటరీ వ్యవస్థను తీసుకురావడం జరిగింది.. వాలంటీలను అటు కూటమిలో భాగంగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ వంటి వారు విమర్శించినప్పటికీ చివరికి వారికి 5000 కాదు పదివేల జీతం ఇస్తామంటూ తెలిపారు.అయితే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత వాలంటరీలతో కాకుండా సచివాలయ ఉద్యోగులతో పింఛన్ ని సైతం పంపిణీ చేసేలా ఏపీ సీఎం చంద్రబాబు ప్లాన్ చేశారు అన్నట్లుగానే ఈరోజు సచివాలయ ఉద్యోగులతోనే పించన్ని పంపిణీ చేయడం జరిగింది.గతంలో సుమారుగా 5 ఏళ్ల పాటు జగన్ ప్రభుత్వంలో ఒకటో తేదీన ఉదయాన్నే వాలంటీర్లు సైతం పింఛన్ ప్రతి ఇంటికి తిరిగి ఇచ్చేవారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత మొదటిసారి పించిని పంచారు. గీత ఈ విషయం పైన వాలంటరీలను టిడిపి ప్రభుత్వం పక్కన పెట్టింది అనే వార్తలు వినిపిస్తున్నాయి.. కేవలం గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు ఆ బాధ్యతలు అప్పగించారని వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ పెన్షన్తో పాటు వాలంటరీ వ్యవస్థ పైన పలు వ్యాఖ్యలు చేయడం జరిగింది.ఇందులో భాగంగానే ఏప్రిల్ మే నెలలో వాలంటీర్లతో పింఛన్ పంపిణీ చేయాలని గతంలో తెలియజేశామని.. అయితే వారు పంపిణీ చేయించేలా చేయలేదని తెలిపారు.. అందుకే ఏప్రిల్ మే నెలలో 33 మంది మరణించారు అంటు చంద్రబాబు విమర్శించారు. అలాంటి సమయంలోనే సచివాలయ సిబ్బందితో ఇంటింటికి పెన్షన్ పంచమని కూడా తెలియజేశామని కానీ ఎవరు చేయలేదు..ఈ నేపథ్యంలోనే ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత సచివాలయ సిబ్బందితో అది ఎందుకు చేయకూడదని పట్టుదలతో వారితోనే ఒకేరోజు రాష్ట్రంలో పెన్షన్ సైతం అందించామంటూ తెలిపారు మొదటి రోజు 100% వరకు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకున్నామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. అయితే కొన్నిచోట్ల ఆశ వర్కర్లను అంగన్వాడి వర్కర్లను కూడా వినియోగించుకోవాలని తెలిపారు.

# నిరుద్యోగులకు గుడ్‌న్యూస్..హెచ్‌సీఎల్‌లో ఉద్యోగ అవకాశాలు



మంగళగిరి : మానవ వనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్, ఆర్టీజి శాఖల మంత్రి నారా లోకేష్ సహకారంతో మంగళగిరి నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ, యువకులకు హెచ్‌సీఎల్ కంపెనీలో ఇంటర్న్‌షిప్‌తో కూడిన ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు పార్టీనేతలు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.2023, 2024 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ ఒకేషనల్, సీఈసీ, హెచ్ఎసీ, బైపీసీలో 75 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి మెరుగైన కమ్యూనికేషన్ స్కిల్ కలిగి ఉండాలన్నారు. సంవత్సరం పాటు శిక్షణ కాలంలో మధురైలో మూడు నెలలు, చెన్నైలో 9 నెలల పాటు శిక్షణ తీసుకోవాల్సి ఉంటుందన్నారు.మొదటి మూడు నెలల తర్వాత ప్రతి నెలా రూ.10 వేల గౌరవ వేతనం, శిక్షణ పూర్తయిన తర్వాత ఏడాదికి కనీసంగా రూ.లక్ష 70 వేల ప్యాకేజీతో కూడిన వేతనం అందుతుందన్నారు. పూర్తి వివరాలకు సెల్: 8367608888, 9553910733 నెంబర్లకు కానీ, మంగళగిరి డాక్టర్ ఎమ్మెస్సెస్ భవన్‌లో కానీ సంప్రదించాలని సూచించారు. నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ, యువకులకు విస్తృతమైన ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో మంత్రి నారా లోకేష్ ఈ పని చేస్తున్నట్లు పార్టీ నేతలు తెలిపారు.

# పైనుంచి చూస్తే పనసకాయల లోడే.. లోపల చెక్ చేయగా..



అమరావతి : అరే ఓ సాంబా..రాస్కో. గంజాయి సరుకు కన్పించానా.. ఆ మాట విన్పించినా..ఇక కథ మాములుగా ఉండదు. చెవులు వలిచి చేతిలో పెట్టడం మాత్రమే అంతకు మించి కఠిన శిక్షలు తప్పవు.ఇదీ ఇటు తెలంగాణ అటు ఏపీలో సర్కార్ వారి మాట. పోలీసులు, ఎక్సైజ్ అధికారులు గట్టి నిఘా పెట్టారు కూడా. అయినా కొందరు కేటుగాళ్లు పుష్ప లో హీరో తరహాలో ఇస్మార్ట్ పద్దతిలో గంజాయి స్మగ్లింగ్ చేసేందుకు యత్నించి అడ్డంగా బుక్కవుతున్నారు. శామీర్ పేట్ పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టగా.. ఓ గంజాయి ముఠా గుట్టు రట్టయింది. అయితే పోలీసులకు చిక్కకుండా నిందితులు మస్త్ స్కెచ్ వేశారు. బొలోరో వాహనంలో గంజాయిని పెట్టి.. పైకి పనస పండ్ల లోడ్ అన్నట్లు కలరింగ్ ఇచ్చారు. అయితే పోలీసులు వాహనం మొత్తం చెక్ చేయగా బండారం బయటపడింది.గంజాయి తరలిస్తున్న బోలెరో వాహనంతో పాటు.. దానికి పెట్రోలింగ్ వ్యవహరించిన మరో కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కోరాడ సాయి, బండారు శివకుమార్, గేదెల సతీష్‌లను అదుపులోకి తీసుకుని.. 35 కిలోలకు పైగా గంజాయిని సీజ్ చేశారు. పట్టుబడ్డ గంజాయి విలువ రూ. 8 లక్షల వరకు ఉండవచ్చని పోలీసులు అంచనా వేస్తున్నారు. శివ అనే మరో నిందితుడు తప్పించుకున్నాడని అతని కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఏపీలోని రాజమహేంద్రవరం నుంచి ఈ గంజాయి తరలిస్తున్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. నిందితులను రిమాండుకు తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు మేడ్చల్ డీసీపీ తెలిపారు. నిందితుల్లో ఇద్దరు పాత నేరస్థులుగా గుర్తించారు.ఇటు తెలంగాణ అటు ఏపీలో .. ప్రభుత్వాలు గంజాయి నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారించాయి.కానీ ఇన్నాళ్లుగా వేళ్లూనుకుపోయిన గంజాయి

# Benjamin Netanyahu vows to shut down 'terror channel' Al Jazeera in Israel

Israeli Prime Minister Benjamin Netanyahu on Monday vowed to shut down Al Jazeera's operations in the country, calling it a "terror channel" that spreads incitement, after parliament passed a law clearing the way for the closure.Netanyahu's pledge escalated Israel's long-running feud against Al Jazeera but also threatened to heighten tensions with Qatar, which owns the channel, at a time when the Doha government is playing a key role in mediation efforts to halt the war in Gaza.Neither Qatar nor the broadcaster immediately commented.Israel has long had a rocky relationship with Al Jazeera, accusing it of unfair bias against Israel.Relations took a major downturn nearly two years ago whenAl Jazeera correspondent Shireen Abu Akleh was killed during an Israeli military raid in the occupied West Bank.The Palestinian-American journalist was well-known across the Arab world for her critical coverage of Israel, and the channel accused Israel of intentionally killing her.Israel denied the charge, saying she was likely killed by Israeli fire in what appeared to be an accidental shooting.Those relations further deteriorated following the outbreak of Israel's war against Hamas

# Pakistan Hopes For Better Relations With India After Lok Sabha Polls

NEW DELHI (**ROYAL JOURNALISM**): Pakistan's Defence Minister Khawaja Asif has expressed hope for the betterment of ties with India after the general elections in the neighbouring country.Asif's comments came days after External Affairs Minister S Jaishankar in Singapore said that Pakistan is sponsoring terrorism almost at an "industry level" and the mood in India now is not to overlook terrorists and it "will not skirt this problem anymore"."Our relations with India could be improved after elections there," Asif said while speaking to reporters outside the Parliament House in Islamabad on Monday, adding that the bilateral ties between the two countries have their "own background". Voting for 543 Lok Sabha seats in India will take place between April 19 and June 4, spread across seven phases .Islamabad and New Delhi have a long history of strained relations, primarily due to the Kashmir issue as well as the cross-border terrorism emanating from Pakistan. In 2019, Pakistan downgraded its diplomatic ties with New Delhi after the Indian government abrogated Article 370 of the Constitution, revoking the special status of Jammu and Kashmir and bifurcating the State into two Union Territories. The decision, Islamabad said, undermined the environment for holding talks between the neighbours.Pakistan has been insisting that the onus of improving the ties was on India and urging it to undo its "unilateral" steps in Kashmir as a sort of pre-condition to start the talks. India has dismissed the suggestion and made it clear to Pakistan that the entire Union Territories of Jammu and Kashmir and Ladakh were integral and inalienable parts of the country. New Delhi has also asserted that the constitutional measures taken by the Indian government to ensure socio-economic development and good governance in the Union Territory of Jammu and Kashmir are matters internal to India.It has been maintaining that it desires normal neighbourly relations with Pakistan while insisting that the onus is on Islamabad to create an environment that is free of terror and hostility for such an engagement. Pakistan, which borders China, India, Afghanistan, and Iran has witnessed tensions with other neighbours, except for China, following cross-border attacks from Iran and Afghanistan. Talking about Afghanistan, the defence minister said that he, along with a high-level delegation, visited Afghanistan to request the Taliban government there to take effective steps to stop terrorism.However, the solution proposed by Kabul was not practically



possible, Geo News quoted him as saying. "Our options are now reducing day-by-day for the neighbour due to fluctuation in the Afghan interim government's attitude towards Pakistan," Asif said. He added that Pakistan has always stood beside Afghanistan, rendered sacrifices for them, and even fought wars with them. He stressed the treatment of the Pak-Afghan border like other borders around the globe which restricts cross-border movement to visa holders under international laws.

# Confident about NDA winning LS elections, PM Modi ready with first 100-days agenda of new government

New Delhi [India]: About 100 days to go for the formation of a new government, and PM Modi is ready with the reforms agenda of first 100 days of the governmentSources toldthat immediately before the election model code was implemented, Prime Minister Narendra Modi had a day-long meeting with his council of ministers.The meeting discussed the road map of the first 100 days of his new government to march towards a Viksit Bharat or a developed India by 2047.Sources also toldthat new government first 100-day agenda may include areas like how to use technology to boost growth, additional measures needed for ease of doing business, more thrust on infrastructure development, ease of living, and social welfare.In the meeting PM has asked the ministers, that the economic momentum should not stop and new government will have to start working from the very next day of taking oath.PM asked the team to be ready with two agendas one for the first 100 days and another for the next five years.Earlier in March, PM Modi also has a meeting with the Secretaries of the government. In the meeting PM asked the officials to ensure that reforms should not be slowed down because of polls.The road map for Viksit Bharat 2047, is already in place after deliberations of over two years and officials should continue working towards that goal.On Monday, while addressing India's financial sector regulators on RBI's 90th year celebrations, Modi asked the officials to be ready with action plans, "floods



of work is going to come from the very next day of the swearing-in. What you have seen in the last ten years was just a trailer, hectic work will start from immediately after the oath taking ceremony."Modi said many new sectors are getting created and there is a need to develop expertise in financing those as India has to become economically more self-reliant.he GDP growth of India is revised upwards thrice during the financial year 2023-24, not only by government and RBI, but also by most of the rating agencies and IMF.Finance minister Nirmala Sitharaman has said last week that India will grow by over 8 per cent in FY24. S&P and Moody's have raised growth forecast to 6.8 per cent in FY24.With forecast of a normal monsoon private consumption is expected to grow that will boost rural demand and a pick-up in private investments.The full details of the first 100-day agenda of the new government may be announced in the main budget in July, but officials of the government have been asked to be ready with the blueprint for first 100-day and next five years for the new government.

# "Be Ready For Action": Supreme Court To Ramdev In Misleading Ads Case

NEW DELHI (**ROYAL JOURNALISM**): The Supreme Court today came down heavily on Patanjali Ayurved's co-founder Ramdev and Managing Director Balakrishna for their "absolute defiance" in not filing proper affidavits over the company's misleading advertisements."Not just the Supreme Court, every order passed by the courts across this country has to be respected. This is absolute defiance," the top court said.The top court observed that advertisements issued by Patanjali are in the "teeth of law" of the land. " Be ready for action," the Supreme Court told Ramdev.A bench of Justices Hima Kohli and Ahsanuddin Amanullah also refused to accept an apology tendered by Patanjali last month after the top court rap during the earlier hearing. "We are not happy with your apology," Justice Kohli said."You should have made sure that the solemn undertaking should have been in letter and spirit. We can also say that we are sorry for not accepting it. Your apology is not persuading this court. It is more of a lip service," the Supreme Court said.After which, Ramdev's lawyer said both Ramdev and Balakrishna are ready to personally apologise in the court. "We want to apologise and are ready for whatever the court says," Senior advocate Balbir Singh told the court with folded hands.The bench granted last opportunity to Ramdev and Balkrishna to file their affidavits in the matter in one week.The Supreme Court also pulled up the Centre for not taking action and said they were sitting with their eyes shut. "We are wondering why the government chose to keep their eyes shut ," the bench had said.The Supreme Court has asked Ramdev and Balkrishna to be present in the court on April 10 - the next date of hearing in the case.The Supreme Court last month had severely criticised Patanjali for failing to obey its directives and directed Ramdev and Balkrishna to be personally present before the court today.On February 27, the top court had directed the company to stop all electronic and print advertisements of its medicines giving misleading" information with immediate effect.The case began in November last year



when the Supreme Court, while hearing a petition filed by the Indian Medical Association (IMA), cautioned Patanjali Ayurved against making "false" and "misleading" claims in advertisements about its medicines.IMA had referred to several advertisements which allegedly projected the allopathy and the doctors in poor light,

రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# Kerala CM Hits Out at Rahul's Wayanad Roadshow, Asks 'Why Has Congress Flag Become Untouchable?'

NEW DELHI (ROYAL JOURNALISM): As the political heat rises with the first phase of Lok Sabha polls around the corner, Congress suffered a huge jolt as one of the most vocal leaders, Gourav Vallabh, resigned from the party on Thursday saying he felt "uncomfortable" with his "directionless" party.Meanwhile, the Election Commission has notified that the facility of voting through postal ballot will be made available for polling personnel engaged in election duty.The Samajwadi Party also seems to be revamping its game. The Akhilesh Yadav-led party has again changed its Meerut candidate. This is the second time the Meerut candidate has changed where BJP has fielded 'face of Lord Ram' - Arun Govil. Around 10 Uttar Pradesh candidates have been changed by SP so far, including in Baghpat. The party has been making changes ever since its main rival, the Bharatiya Janata Party, announced their candidates.

Here Are Other Election-related Updates

On the Congress party not using the Congress flag in Rahul Gandhi's roadshow, Kerala CM Pinarayi Vijayan said, "It was yesterday that Congress' top leader filed his nomination from Wayanad. There was a roadshow as part of it. There were naturally his supporters with him. But what was noticeable was that their party flag was not there. Why did the Congress flag become untouchable for the party workers? This is the first program related to the election. It's his first time visiting Wayanad after announcing his candidature. Then, why there was no enthusiasm to display its flag? Why are they taking a stand like 'We need Muslim League's votes but not their flags'? How did Congress stoop so low that it hid its flag to hide the Muslim league flag from the world?…Gaurav Vallab, who resigned from Congress earlier today, joined BJP.Prime Minister Narendra Modi kickstarted NDA's Lok Sabha election campaign in Bihar on Thursday. He addressed a public rally in Chirag Paswan's stronghold Jamui. Addressing the rally, he remembered former Union Minister Ram Vilas Paswan and said, "This is the first such election for us when the son of Bihar and my friend Ram Vilas Paswan is not between us."Calling Jamui a victim of RJD's 'Jungle Raaj', he said, "Bihar played an important role in fighting for independence, but unfortunately in last four or five decades, justice was not done with Bihar. Now, the time has come for Bihar to move more rapidly in development.""I am satisfied that my younger brother Chirag Paswan is taking forward the ideas of Ram Vilas Paswan with full seriousness…The land of Bihar has been showing direction to the entire country…but unfortunately, after independence, justice was not done to 5-6 generations of people in Bihar," he added.The Samajwadi Party has once again changed its candidate from Meerut. The ticket of Atul Pradhan, who filed his nomination yesterday, has been cut off and Sunita Verma has been given the ticket. "We came to the party office in the morning and had a long discussion with Honorable Akhilesh ji and after the discussion, Sunita Verma ji was given the ticket. ST Hasan has said that he will not campaign for Ruchi Veera but I will not do so at all, I will campaign for Sunita Verma. I am a party MLA and whatever decision the National President takes, he takes it after careful consideration. Arun Govil is not even interested in Meerut as he had come from Mumbai and will return to Mumbai by cutting and changing the ticket. There is no confusion among Samarth and party workers. We saw Jayant Choudhary's tweet that he is in the opposition and whatever the opposition has to do," Pradhan told media on Thursday.The Election Commission of India (ECI) on Thursday refuted a false WhatsApp message circulating regarding government employees being barred from casting their vote through postal ballot. " Message is misleading & fake. Eligible Officials on election duty can cast their vote through postal ballot at designated Voter Facilitation Centre," the poll body said.Gourav Vallabh, a firebrand leader said to be close to Gandhis, quit Congress on Thursday morning as he felt "uncomfortable" with his "directionless" party. Vallabh took to social media platform X to announce his decision. "The directionless path the Congress party is currently taking makes me uncomfortable. I cannot support anti-Sanatan slogans nor can I criticize the country's wealth creators day in and day out. Therefore, I am resigning from all positions and the primary membership of the Congress party," he said in a post.Meanwhile, Maharashtra Congress leader Sanjay Nirupam has removed 'A Congressman' from his X (formerly Twitter) bio, hours after he was expelled from the party for six years for indiscipline and making anti-party statements.Today (April 4) is the last day of nominations for phase two polling. And in Uttar Pradesh, the Samajwadi Party is struggling to finalise its candidates. Rumours suggest that the tussle is still on in Meerut and the Akhilesh Yadav-led party may change its candidate again on the seat at the last moment.Badaun seat is also under lens as Akhilesh's uncle Shivpal Yadav wants his son to contest instead of him. Earlier, Moradabad and Rampur seats saw drama.Amid the continued changing of candidates, SP chief Akhilesh is yet to begin campaign in western Uttar Pradesh, even as just two weeks are left for last day of canvassing.Seats where SP has changed candidates: Moradabad, Rampur, Baghpat, Meerut, Bijnor, Gautam Budh Nagar (candidate changed twice) and Badaun.Bihar's former deputy chief minister Tejashwi Yadav, meanwhile, hit out the BJP for campaigning in four state seats where the saffron party has fielded "100% dynastic candidates".Yadav's attack comes as Prime Minister Narendra Modi is set to trailblaze the NDA's Lok Sabha poll campaign in Bihar on Thursday (April 4). The PM and his party has often slammed the Opposition for promoting dynastic politics.On the other hand, candidates are busy filing nominations. While Pappu Yadav filed nomination from Bihar's Purnea, Bollywood actor-turned-politician Hema Malini filed her poll papers from Uttar Pradesh's Mathura.Yadav filed a nomination as an independent candidate. Earlier, sources said that Pappu Yadav may file nomination on his own party symbol i.e JAP (Jan Adhikar Party). Another candidate, Bima Bharti, had already filed her nomination yesterday on the RJD ticket.Also in Bihar, Chirag Paswan gets a jolt within his party - Lok Janshakti Party (Ram Vilas). At least 22 leaders have resigned simultaneously. Engineer Ravindra Singh accused Chirag of "nepotism". Singh wanted to contest elections from Vaishali.

# As exodus continues, is clueless Congress high command losing political plot?

New Delhi: Over the past couple of days, Congress has lost several leaders including boxer Vijender Singh, spokesperson Gaurav Vallabh and former Mumbai chief Sanjay Nirupam.And with every such loss, only one thing seems to have been established beyond doubt that the Clueless Congress high command is seemingly losing the political plot, big time, ahead of Lok Sabha polls.With the Bharatiya Janata Party in top gear and unrelenting in its aim to achieve the targeted "ab ki baar 400 paar" seats in Lok Sabha polls, it seems that the Congress is not even likely to find these many candidates to enter the electoral fray.With every such jolt to the Congress, be it boxer Vijender Singh's move to join the saffron ranks or Gaurav Vallabh's letter, these have been major causes of embarrassment for the high command of the grand old party.The move by Singh was likely due to a delay in the announcement of his candidature for the Lok Sabha polls and came as a complete surprise for the grand old party's top leadership.It is believed that Singh was speaking to the senior leadership of the Congress regarding his possible candidate from Mathura even hours ahead of making his saffron move.He was one of the strongest supporters of Rahul Gandhi and Priyanka Gandhi Vadra and this is being considered as a blow to the Congress' first family.The letter by Vallabh too comes at a time when Congress is trying hard to shed its anti-Hindu image.Interestingly, these recent desertions aren't like the earlier ones, wherein high-profile leaders like Ravneet Bittu, Milind Deora, Jitin Prasada, RPN Singh or Jyotiraditya Scindia had been tar-



geted by the opposing camp due to their political lineage. The current exodus of leaders indicates that even the Congress leadership which is fighting the opposing ideology on the streets and on television debates is now leaving the grand old party.The repeated desertions by leaders expose the rot within the Congress' structure, that there seems to be only one-way communication and many of these leaders only left because no one was available to listen to their grievances, sources said.The refrain amongst party leaders is that the Congress high command is cut off from reality and isn't willing to give proper respect to the middle-ranking leaders engaged in a constant battle for the survival of the party.Every such loss of leaders is a body blow to the Congress' political cause as it tries to show a brave face ahead of the crucial general elections.If the Congress wants to reemerge as a serious political player and regain lost ground across the country, the party's high command needs to rethink its political strategy.The exodus can only be stopped if the top leadership of the grand old party engages with its political functionaries in a way that they feel valued. Unless the Congress is able to plug this mass departure

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM
రాయల్ సినిమా
Dolby ATMOS

# భారతీయుడు 2.. మళ్ళీ ఇదెక్కడి ట్విస్ట్ సామీ



28 ఏళ్ళ క్రితం కమల్ హాసన్, శంకర్ కాంబినేషన్ లో వచ్చిన భారతీయుడు మూవీ బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. సేనాపతి పాత్రలో కమల్ హాసన్ నటవిశ్వరూపం చూపించారు. అవినీతి చేసేవారికి మరణశిక్ష వేసే వాడిగా కమల్ హాసన్ నటించారు. తప్పుచేసాడని చివరికి సొంత కొడుకుని కూడా చంపేస్తాడు. ఆ సినిమా రిలీజ్ అయిన అన్ని భాషలలో సూపర్ హిట్ అయ్యింది. మరల ఇన్నేళ్ల తర్వాత భారతీయుడు సీక్వెల్ గా భారతీయుడు 2 వస్తోంది.జులై 12న ఈ మూవీ గ్రాండ్ గా రిలీజ్ అవుతోంది. పాన్ ఇండియా లెవల్ లో ఈ మూవీ ప్రేక్షకుల ముందుకి రాబోతోంది. ఇప్పటికే మూవీ నుంచి వచ్చిన ట్రైలర్ కి పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది. భారతీయుడు 100ం వయస్సులో ఉన్నట్లు ఈ సీక్వెల్ లో చూపించారు. అలాగే భారీ ఫైట్స్ చేసినట్లు చూపించారు. మూవీలో సిద్ధార్థ్ యంగ్ హీరోగా సొసైటీలో అవినీతి మీద పోరాటం చేస్తూ ఉంటాడు. ఒకానొక సమయంలో సేనాపతి ఇండియా తిరిగి వస్తాడు.సొసైటీలో పెరిగిపోయిన అవినీతిపై తన స్టైల్ లో పోరాటం చేస్తూ యుద్ధం చేస్తాడని ట్రైలర్ బట్టి అర్ధమవుతోంది. ఇంచుమించు ట్రైలర్ లోనే భారతీయుడు 2 కథ ఏంటనేది శంకర్ చెప్పేశాడు. ఈ ట్రైలర్ బట్టి సోషల్ మీడియాలో మూవీపైన రకరకాల కథలు ప్రచారంలోకి వచ్చాయి. అలాగే భారతీయుడు 3 కూడా ఉండబోతోందని శంకర్ ఇప్పటికే క్లారిటీ ఇచ్చాడు. ఈ నేపథ్యంలో పార్ట్ 3 స్టోరీ ఇదే అంటూ చాలా గాసిప్స్ సోషల్ మీడియాలో నడుస్తున్నాయి.ఇదిలా ఉంటే భారతీయుడు 2 మూవీ ప్రమోషన్స్ లో భాగంగా కమల్ హాసన్ సినిమా కథపై ఇంటరెస్టింగ్ కామెంట్ చేశారు. ఎవరికి వారు ఏ కథలు ప్రచారం చేసిన వాటికి భిన్నంగా భారతీయుడు 2 ఉంటుందని అన్నారు. కచ్చితంగా మూవీలో చాలా సర్ప్రైజింగ్ ఎలిమెంట్స్ ఉంటాయని తెలిపారు. అదే సమయంలో భారతీయుడు 3లో సేనాపతి తండ్రి పాత్ర కూడా వస్తుందని చెప్పారు. ఇప్పుడు ఈ కామెంట్స్ వైరల్ గా మారాయి. సేనాపతి తండ్రి పాత్ర అంటే దానిని శంకర్ ఎలా డిజైన్ చేసి ఉంటాడా అనే ఆసక్తి అందరిలో ఉంది.ఒక వేళ సీక్వెల్ గా చేస్తే ప్రస్తుతం సేనాపతి వయస్సు 100ం ఉంది. అతని తండ్రి క్యారెక్టర్ కచ్చితంగా 120ం ఉండే అవకాశాలు ఉంటాయనే మాట వినిపిస్తోంది. అయితే భారతీయుడు3ని ప్రీక్వెల్ గా చేసే అవకాశం ఉండొచ్చనే మరో ప్రచారం కూడా నడుస్తోంది. అయితే కమల్ హాసన్, తన సినిమాలు, ఎంచుకున్న పాత్రలతో ఎప్పటికప్పుడు సర్ప్రైజ్ చేస్తూనే ఉంటాడు. అలాగే శంకర్ కూడా కొత్త పాయింట్ ని తెరపై చూపించే ప్రయత్నం చేస్తారు. మరి భారతీయుడు2, 3 సినిమాలలో ఎలాంటి అంశాలని ప్రేక్షకులకి అందిస్తున్నారనేది తెలియాలంటే జులై 12 వరకు వేచి చూడాలి.

# ఆ సినిమాకి ప్రభాస్ ముహూర్తం పెట్టేసాడా?



కల్కి 2898 భారీ విజయం సాధించడంతో ప్రభాస్ విదేశాలకు చెక్కేసిన సంగతి తెలిసిందే. కల్కి సక్సెస్ ని విదేశాల్లో ఎంజాయ్ చేస్తున్నాడు. ఇప్పటికే సినిమా 500 కోట్ల క్లబ్ లో చేరిపోయింది. అన్ని రకాల రికార్డులను చెరిపేస్తూ ముందుకెళ్తుంది. సినిమా 1500 కోట్ల వసూళ్లు సాధిస్తుందని చిత్ర నిర్మాత అశ్వినిదత్ ధీమా వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఆ నమ్మకం తమకుందని గంటా పథంగా చెప్పారు. మరి సినిమా ఆర్ ఆర్ ఆర్ రికార్డులను చెరిపేస్తుందా? లేదా? అన్నది చూడాలి.ఇక్కడ నుంచి స్థిరమైన వసూళ్లు రాబడితేనే అది సాధ్యమవుతుంది. ఆ సంగతి పక్కనబెడితే మరి విదేశాల నుంచి వచ్చిన తర్వాత డార్లింగ్ చేయబొయే పనేంటి? అంటే పెండింగ్ రాజాసాబ్ షూటింగ్ పూర్తి చేస్తారు. ఇప్పటికే నెమ్మదిగా సాగుతోన్న ఆ సినిమా షూట్ ని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ప్లాన్ చేస్తున్నాడు. అలాగే హనురాఘవపూడి ప్రాజెక్ట్ ని కూడా పట్టాలెక్కించడానికి డార్లింగ్ రెడీ అవుతున్నాడు.అక్టోబర్ లో ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ మొదలు పెట్టాలని భావిస్తున్నాడుట. ఆసినిమాకి కాల్షీట్లు కూడా కేటాయించేసాడని సమాచారం. వరల్డ్ వార్ బ్యాక్ డ్రాప్ లో సాగే ఓ లవ్ స్టోరీ ఇది. సీతారామం తర్వాత హనురాఘవపూడి ఈ సినిమాపైనే పనిచేసాడు. లవ్ స్టోరీలు ఎగ్జిక్యూట్ చేయడంలో హను ఓ బ్రాండ్ గా మారిన సంగతి తెలిసిందే. అయితే ఈ స్టోరీని వార్ నేపథ్యంలో ఏ రేంజ్ కి తీసుకెళ్తాడు? అన్నది చూడాలి.ప్రస్తుతం హనురాఘవపూడి ఈ సినిమా పనుల్లోనే బిజీగా ఉన్నారుట. హీరోయిన్ గా ఎవర్ని తీసుకోవాలి? కీలక నటులు ఎవరు? వంటి పనుల్లో తలమునకలై ఉన్నారుట. రష్మికా మందన్నా, మృణాల్ ఠాకూర్ పేర్లు ఇప్పటికే ప్రచారంలోకి వచ్చాయి? అయితే వాళ్లకన్నా ఫేం ఉన్న భామల్ని దించాలన్నది మరో ప్లాన్ గా తెరపైకి వస్తోంది. అలాగే సంగీత దర్శకుడిగా వివేక్ సాగర్ ని తీసుకున్నట్లు వినిపిస్తుంది. మరి అతడితో హను మ్యూజికల్ గా ఎలాంటి మ్యాజిక్ క్రియేట్ చేస్తాడో చూడాలి.

# 'దేవర' జూలై అప్‌డేట్ వచ్చేసింది!




యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో రూపొందుతున్న దేవర సినిమా కోసం ఫ్యాన్స్ తో పాటు తెలుగు మరియు ఇతర భాషల సినీ ప్రేమికులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఆర్ఆర్ఆర్ సినిమా తర్వాత దేశ వ్యాప్తంగానే కాకుండా ప్రపంచంలోని పలు దేశాల్లో కూడా ఎన్టీఆర్ మంచి గుర్తింపు దక్కించుకున్నాడు.ఆ క్రేజ్ ను బ్యాలెన్స్ చేస్తూ దేవర సినిమా ను దర్శకుడు కొటాల శివ రూపొందిస్తున్నాడు. అందుకే కాస్త ఎక్కువ సమయం తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. సినిమాను అక్టోబర్ లో విడుదల చేయాలని భావించినప్పటికి అంతకంటే ముందే దేవర వచ్చే అవకాశాలు ఉన్నాయని అధికారికంగా ప్రకటన వచ్చింది.రెండు పార్ట్ లుగా విడుదల అవ్వబోతున్న దేవర సినిమా షూటింగ్ ముగింపు దశకు చేరుకుంది. దేవర 1 కి సంబంధించిన కీలక షెడ్యూల్ ప్రస్తుతం జరుగుతోంది. ఎన్టీఆర్, జాన్వీ కపూర్, ప్రకాష్ రాజ్, షైన్ టామ్, శ్రీకాంత్ తో పాటు కీలక నటీనటులు ఈ షెడ్యూల్ లో పాల్గొంటున్నారు అంటూ చిత్ర యూనిట్ సభ్యుల ద్వారా తెలుస్తోంది.ఈ షెడ్యూల్ ను పూర్తి చేసిన తర్వాత ఎన్టీఆర్ - జాన్వీ కపూర్ లతో ఫారిన్ లొకేషన్స్ లో పాటల చిత్రీకరణ చేస్తారట. దాంతో దేవర పార్ట్ 1 షూటింగ్ పూర్తి అవ్వబోతుంది. ఆగస్టు మొదటి లేదా రెండో వారంకు దేవర 1 కి సంబంధించిన షూటింగ్ కి గుమ్మడి కాయ కొట్టే విధంగా దర్శకుడు కొరటాల శివ ప్లాన్ చేశాడు.జులై నెలలో షూటింగ్ పూర్తి చేయాలని భావించినా కూడా సాధ్యం కావడం లేదని, ఒకటి లేదా రెండు వారాలు అదనంగా సినిమా కు డేట్లు కేటాయించాల్సి వస్తుంది అంటూ మేకర్స్ సన్నిహితుల వద్ద చెప్పుకొచ్చారట. ఈసారి డేట్ విషయంలో తగ్గేదే లేదు అన్నట్లుగా హీరో మరియు దర్శకుడు ఉన్నాడు. కనుక జులై అప్డేట్ ఫ్యాన్స్ కి మంచి కిక్ ఇస్తుంది.

# సూర్య కథలో హీరో మారాడా?



కోలీవుడ్ స్టార్ సూర్య కథనాయకుడిగా సుధ కొంగర దర్శకత్వంలో పురాణనూరు అనే చిత్రం లాక్ అయిన సంగతి తెలిసిందే. ఆకాశమే నీహద్దురా తర్వాత ఇద్దరు చేతులు కలపడంతో అంచనాలు భారీగా ఏర్పడ్డాయి . మరో ప్రయోగాత్మక చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రావడం ఖాయమనుకున్నారు. కానీ ఆ సినిమా పట్టాలెక్కలేదు. కంగువ తర్వాత చేసే అవకాశం ఉందని ప్రచారం సాగింది గానీ సూర్య 44వ చిత్రాన్ని కార్తీక్ సుబ్బరాజ్ తో లాక్ చేయడంతో తాత్కాలికంగా ఆ ప్రాజెక్ట్ ఆగిపోయిందని అర్దమైంది.అయితే ఇప్పుడా కథలో హీరో మారినట్లు తాజాగా ప్రచారం సాగుతోంది. సుధ కొంగర అదే చిత్రాన్ని ధనుష్ తో తెరకెక్కించాలని ప్లాన్ చేస్తున్నారుట. ఇటీవలే ధనుష్ ని కలిసి స్టోరీ నేరేట్ చేసారని ఆయన కూడా గ్రీన్ సిగ్నెల్ ఇచ్చినట్లు కోలీవుడ్ మీడియాలో ప్రచారం సాగుతుంది. దీనిపై మరింత క్లారిటీ రావడానికి మరికొంత సమయం పడుతుందని సమాచారం. ప్రస్తుతం సుధకొంగర బాలీవుడ్ లో అక్షయ్ కుమార్ తో సర్ఫిం చిత్రాన్ని తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే.ఆకాశమే నీ హద్దురా చిత్రానికి రీమేక్ రూపం ఇది. సుధ కొంగర ఈ సినిమా పనుల్లోనే బిజీగా ఉన్నారు. రిలీజ్ అనంతరం ఫ్రీ అయిపోతారు. అటుపై పూర్తి స్థాయిలో కొత్త సినిమా పనుల్లో బిజీ అవుతారు. జాతీయ అవార్డు చిత్రం కావడంతో బాలీవుడ్ లోనూ సినిమాపై మంచి అంచనాలున్నాయి. అలాగే ధనుష్ కూడా పలు తమిళ సినిమాలతో బిజీగా ఉన్నాడు. త్వరలో రాయన్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు.మరోవైపు శేఖర కమ్ములా దర్శకత్వంలో కుభేర లో నటిస్తున్నాడు. ధనుష్ నుంచి రిలీజ్ అవుతోన్న మరో పాన్ ఇండియా చిత్రమిది. ఇందులో కింగ్ నాగార్జున కూడా కీలక పాత్ర పోషిస్తున్నారు. దీంతో ఇది మల్టీ స్టారర్ గా హైలైట్ అవుతుంది. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలతో కమ్ములో తన కొత్త యాంగిల్ ని పరిచయం చేస్తున్నాడని అర్దమైంది.

# త్రిప్తీ డిమ్రీ దిల్ ఇప్పుడు ఫుల్ ఖుష్!



యానిమల్ విజయంతో పాన్ ఇండియా లో త్రిప్తీ డిమ్రీ ఏ రేంజ్ లో ఫేమస్ అయిందో తెలిసిందే. ఒక్క సక్సెస్ అమెని రాత్రి కి రాత్రే స్టార్ భామల జాబితాలో చేర్చేసింది. చేసింది చిన్న పాత్ర అయినా అగ్ర పథాన కూర్చోబెట్టింది. ఏడేళ్ల క్రితమే బాలీవుడ్ లో కెరీర్ ప్రారంభించినా 2023 వరకూ త్రిప్తీ ఎవరో సరిగ్గా తెలియకుండానే సినిమాలు చేసింది. చెప్పుకోవడానికి ఐదు సినిమాలు చేసింది గానీ వాటిలో ఏది కూడా సరైన గుర్తింపును తీసుకురాలేదు.కానీ తాను పెట్టాల్సిన ఎఫెర్ట్ అంతా పెట్టి పని చేసింది. నటిగా ఎలాంటి హద్దులు లేకుండానే పెర్ఫార్మెన్స్ చేసింది. కానీ ఫలితం మాత్రం శూన్యంగానే కనిపించింది. ఏదైనా సమయం వచ్చినప్పుడు సక్సస్ వస్తుంది అన్నట్లు అలాంటి విజయం రావడానికి ఏడేళ్లు పటింది. తాజాగా ఈ జర్నీని ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. అభిమానులు నా పని గురించి మాట్లాడాలనేది నాకు ఎప్పటి నుంచో ఉన్న కోరిక.వాళ్లకిప్పుడు కృతజ్ఞత చెప్పే సరైన సమయం ఇదే. చేసిన సినిమాలు కొన్నే అయినా వాటి లో ఏది తృప్తినివ్వలేదు. అలాంటి తృప్తిని యానిమల్ ఇచ్చింది. ప్రేక్షకులు ప్రేమించడం అన్నది ఇప్పుడే మొదలైంది. ఎప్పటి నుంచో నా గురించి మాట్లాడాలి అనుకుంటోన్నది ఇప్పుడు జరిగింది. నేను పరిశ్రమకు వచ్చిన కొత్తలోనే అలా అనుకున్నాను. కాలక్రమంలో పరాజయాలు వచ్చే కొద్దీ ఆ కోరిక మరింత బలంగా మారింది.ఎలాగైనా ప్రేక్షకులతో షెభాష్ అని పించుకోవాలి అన్న పట్టుదల పెరిగింది. ప్రేక్షకుల ప్రశంస అన్నది నటీనటులకు ఎంతో కీలకం. మరింత మెరుగ్గా, కష్టపడి పనిచేయడానికి అవి ఎంతగానో ఉపయోగ పడతాయి. లక్కీగా ఇప్పుదే స్టేజ్ లో ఉన్నాను. చాలా సంతోషంగా ఉంది. నాకిప్పుడు గాల్లో విహరిస్తున్నట్లు అనిపిస్తుంది అని తెలిపింది.

# వెంకటేష్ మరో మల్టీస్టారర్.. ఇది సెట్టయితే..



విక్టరీ వెంకటేష్ అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో త్వరలో ప్రారంభం కానున్న ప్రాజెక్టు టాలీవుడ్‌లో బజ్ సృష్టిస్తోంది. ఈ చిత్రం హైదరాబాదులో జూలై 3న పూజా కార్యక్రమంతో లాంచ్ కానుంది. సంక్రాంతి 2025కి విడుదల చేయాలని ప్రణాళికతో ఉన్న ఈ సినిమా షూటింగ్‌ను అనిల్ మరియు అతని టీమ్ జెట్ స్పీడ్ లో పూర్తిచేయాలని అనుకుంటున్నారు.వెంకటేష్ ఈ చిత్రంలో మాజీ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నాడు. చాలా కాలం తరువాత వెంకీ ఇలాంటి పాత్రలో కనిపిస్తుండడంతో ప్రేక్షకులలో ఆసక్తి నెలకొంది. ఇక లేటెస్ట్ వినిపిస్తున్న టాక్ ప్రకారం, ఈ చిత్రం మల్టీ స్టారర్ కానుందని తెలుస్తోంది. రెండవ హీరో పాత్ర కోసం చర్చలు మొదలైనట్లుగా తెలుస్తోంది. ఈ పాత్రకు 30 నిమిషాల స్క్రీన్ ప్రెజెన్స్ ఉంటుందని టాక్.ప్రస్తుతం అనిల్ రావిపూడి ఈ పాత్ర కోసం నందమూరి బాలకృష్ణతో చర్చలు జరుపుతున్నాడని కూడా ఇండస్ట్రీలో బలమైన న్యూస్ వైరల్ అవుతోంది. ఒకవేళ బాలకృష్ణ అందుబాటులో లేకపోతే, ఇతర హీరోల ఎంపికల కోసం కూడా సెర్చ్ కొనసాగుతుందట. బాలకృష్ణ సానుకూలంగా స్పందిస్తే, ఈ చిత్రం మరో రేంజ్‌కు వెళ్తుందని చెప్పాలి. బాలయ్య ఇతర హీరోల సినిమాల్లో నటించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారు.గతంలో యువ హీరో మంచు మనోజ్ ఉ కొడతారా ఉలిక్కి పడతారా.. సినిమాలో కీలక పాత్రలో నటించారు. ఇక ఇప్పుడు వెంకటేష్ అనిల్ రావిపూడి అంటే ఆయన పెద్దగా నో చెప్పకపోవచ్చు. కానీ ప్రస్తుతం బాలయ్య చాలా బిజీగా ఉన్నారు. కావున డేట్స్ విషయంలోనే అసలు సమస్య. మరి ఈ కాంబినేషన్ నిజమవుతుందో లేదో కాలమే సమాధానం ఇవ్వాలి.ఈ చిత్రంలో హీరోయిన్‌గా మీనాక్షి చౌదరి ఎంపికయ్యింది. భీమ్స్ మ్యూజిక్ అందించనున్నాడు. ఇక సినిమాను ఒక ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా రూపొందించనున్నటు. దిల్ రాజు మరియు శిరీష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇక రెగ్యులర్ షూటింగ్ జూలై మొదటి వారంలో ప్రారంభమఉహ్తుంది. వెంకటేష్ మరియు అనిల్ రావిపూడి కాంబినేషన్ పై ప్రేక్షకులు హై రేంజ్ లోనే అంచనాలు పెట్టుకుంటున్నారు. మల్టీ స్టారర్ కాన్సెప్ట్‌తో, మంచి కథ, పవర్ఫుల్ క్యారెక్టర్స్ ఉంటే ఈ చిత్రం సంక్రాంతి సీజన్‌లో మంచి విజయాన్ని సాధించే అవకాశం ఉంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com